

ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :329 24 శనివారం అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari

దేశ రాజకీయాల్లో
కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి



- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం
- కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

మిగతా 2 లో

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తీవ్రమైన విద్యుత్ కోతల వల్ల రైతులు అల్లాడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.



హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్..
'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక

- హైదరాబాద్‌లో 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి సన్నాహాలు
- తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- కోకాపేటలో గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన
- నిర్మాణాలు, పరిశ్రమలకు శుద్ధి చేసిన నీటిని అందించే యోచన
- నీటి నాణ్యత, సరఫరాపై కఠిన నిబంధనలకు అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్‌లో పెరుగుతున్న నీటి అవసరాలు, తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ) వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. ప్రస్తుతం ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టింది.

ఏఐతో భారత్‌కు పెను ముప్పు:
మైక్రోసాఫ్ట్ ఏఐ నిపుణుడి హెచ్చరిక

- సైబర్ దాడుల్లో ప్రపంచంలో భారత్ ఏడో టార్గెట్ అని తెలిపిన నికోలస్ బట్స్
- ఆసియాలో అత్యధిక దాడులు ఎదుర్కొంటున్న మూడో దేశమని వెల్లడి
- ఏఐ సాయంతో చైనా నుంచి రాన్సమ్‌వేర్, గూఢచర్య దాడులు జరుగుతున్నాయని హెచ్చరిక



సైబర్ దాడుల విషయంలో భారత్‌కు పెను ప్రమాదం పొంచి ఉందని టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏఐ, సైబర్‌సెక్యూరిటీ పాలసీ డైరెక్టర్ నికోలస్ బట్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడులకు అత్యధికంగా గురవుతున్న దేశాల్లో భారత్ ఏడో స్థానంలో ఉండగా, ఆసియాలో మూడో స్థానంలో ఉందని ఆయన తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాయంతో ఈ దాడుల తీవ్రత మరింత పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ 2026'లో ఆయన ఈ కీలక విషయాలు వెల్లడించారు. "భారత్‌కు ముప్పు చాలా వాస్తవమైనది. ఇది పదేళ్ల తర్వాత జరగబోయే ప్రమాదం కాదు, ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న భద్రతా సవాలు" అని ఆయన నొక్కిచెప్పారు. తాము ప్రతిరోజూ 165 ట్రిలియన్ల టెలిమెట్రీ సిగ్నళ్లను విశ్లేషిస్తామని, 5 మిలియన్ల కొత్త మాల్‌వేర్‌లను అడ్డుకుంటామని, అందుకే తమకు ఈ ముప్పుపై స్పష్టమైన అవగాహన ఉందని వివరించారు.భారత్‌కు పొంచి ఉన్న మూడు ప్రధాన ముప్పుల గురించి బట్స్ వివరిస్తూ, "చైనా కేంద్రంగా పనిచేస్తున్న 'స్టార్మ్ 3168' అనే రాన్సమ్‌వేర్ సంస్థ, ఏఐ ఏజెంట్లను ఉపయోగించి దాడులకు పాల్పడుతోంది. అలాగే, డేటా దొంగతనం, గూఢచర్యం లక్ష్యంగా చైనా ప్రభుత్వ ప్రేరేపిత 'స్టార్మ్ 0940' పనిచేస్తోంది" అని తెలిపారు.

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా



- జవహర్ నగర్ డంప్ యార్డ్‌పై ఆమరణ దీక్ష చేస్తానన్న మల్లారెడ్డి
- రోజుకు ఇద్దరు అనుమానాస్పదంగా చనిపోతున్నారని ఆవేదన
- డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్

మిగతా 2 లో

మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కండి
అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం





- తుమ్మిడిహట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కావాలని ఆదేశం
- బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచన
- అక్టోబర్ 23 తర్వాత మహారాష్ట్ర సీఎంతో చర్చలు జరపనున్నట్టు వెల్లడి
- దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలని ఆదేశాలు

రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించనున్న చర్చలకు సర్వసన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ప్రధానంగా తుమ్మిడిహట్టి, దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే అవకాశం ఉంటుందని, అయితే దీనివల్ల సుమారు 2,300 ఎకరాల మేర ముంపునకు గురవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అదే 150 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ముంపు వెయ్యి ఎకరాల లోపే మాత్రమే ఉంటుందని తెలిపారు.

గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత



హుస్నాబాద్ నియోజకవర్గంలో పూర్తిగా ఇళ్లు లేని నిరుపేదలకు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ తెలిపారు.

మిగతా 2 లో

రాహుల్ గాంధీ వర్సెస్ ప్రియాంకా గాంధీ..




కాంగ్రెస్‌లో విబేధాలున్నాయంటున్న బీజేపీ

కాంగ్రెస్ పార్టీలో అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ మధ్య విబేధాలున్నాయా..? బీజేపీ మాత్రం ఇది నిజమే అని ప్రచారం చేస్తోంది. ప్రియాంకా, రాహుల్ మధ్య అంతర్గత విబేధాలు చోటు చేసుకున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మేరకు బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఈ అంశంపై కాంగ్రెస్‌ను ప్రశ్నించారు. ఇటీవల ప్రియాంకా గాంధీ తనయుడు, రాహుల్ గాంధీ మేనల్లుడు రైహాన్ వాద్రా విజువల్ ఆర్టిస్ట్, ఫొటోగ్రాఫర్ అనే సంగతి తెలిసిందే.అతడి చిత్రాలతో ఢిల్లీలోని బికనీర్ హౌస్‌లో 'నో ఐడియా ఈజ్ ఫైనల్' పేరుతో ప్రదర్శనను ఏర్పాటు చేశారు.

మిగతా 2 లో

ముగిసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక సమావేశం

- చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో చర్చలు
- రెబల్స్ సమస్యను పరిష్కరించి, సమన్వయంతో ముందుకెళ్లాలని నిర్ణయం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది. సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తలెత్తిన తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.



వరుసగా నాలుగో రోజూ
నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 126 పాయింట్లు డౌన్

- భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో దెబ్బతిన్న మదుపర్ల సెంటిమెంట్
- 87.65 పాయింట్లు క్షీణించి 22,600 వద్ద స్థిరపడ్డ నిఫ్టీ
- మెటల్, రియల్టీ, ప్రభుత్వ బ్యాంకుల షేర్లలో అమ్మకాల ఒత్తిడి
- ఐటీ రంగంలో తక్కువ నష్టాలతో కొంత స్థిరత్వం
- నిఫ్టీ షేర్లలో శ్రీరామ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లకు నష్టాలు

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా 2 లో

ప్రజావీక్షణం
దినపత్రిక

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంపై నిపుణులు పది నెలల ముందే హెచ్చరించినప్పటికీ, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలను నమ్మి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి హడావిడి మరికొద్దిరోజులు మాత్రమే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు.జాతీయ రాజకీయాల గురించి ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీయేతర పార్టీలే దేశంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయని కేటీఆర్ జోస్యం చెప్పారు. రాహుల్ గాంధీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఆశించిన ఫలితం ఉండదని, అటు ప్రధాని మోదీ పాలనలోనూ దేశానికి చేకూరిన ప్రయోజనం ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ నుంచి గెలిచిన ఎంపీలెవరూ పార్లమెంటులో గళం విప్పడం లేదని ఆయన దుయ్యబట్టారు.రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే నేడు యువత రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి, కేవలం ప్రతిపక్షాలను విమ

డంపింగ్ యార్డ్ కాలుష్యంపై నిరాహార దీక్ష చేస్తా: మల్లారెడ్డి

మొదటిపేజీ తరువాయి

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆయన ప్రకటించారు. జవహర్ నగర్‌పై ఓ అమెరికన్ యూనివర్సిటీ విడుదల చేసిన సర్వే ఫలితాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. “జవహర్ నగర్ నా నియోజకవర్గంలో ఉంది. అది నా గుండెకాయ. ప్రపంచంలోనే అత్యధికంగా మీథేన్ విషవాయువులు విడుదలవుతున్న ప్రాంతాల్లో జవహర్ నగర్ 4వ స్థానంలో ఉందని సర్వే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో రోజుకు కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మరణిస్తున్నారు. వారి మృతికి కారణాలు తెలియడం లేదు” అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించాలని మల్లారెడ్డి కోరారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. 2006లో డంపింగ్ యార్డ్ నిర్వహణకు రాంకీ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ ఆ సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతం విషవలయంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.

రాహుల్ గాంధీ వర్సెస్ ప్రియాంకా గాంధీ.. కాంగ్రెస్‌లో విబేధాలున్నాయంటున్న బీజేపీ

మొదటిపేజీ తరువాయి

అయితే, ఈ ప్రదర్శనలో ఉంచిన 105 చిత్రాలలో 74 ఫోటోలను ఎగ్జిబిషన్ నిర్వాహకులు తొలగించారు. వాటిలో యువత నిరసనలు, రాజకీయ అంశాలకు సంబంధించినవి ఉన్నాయని, అందువల్లే వాటిని తొలగించామని నిర్వాహకులు వివరణ ఇచ్చారు. దీనిపై రైహాన్ తల్లి ప్రియాంక గాంధీతోపాటు కాంగ్రెస్ పార్టీ విమర్శించింది. ఇది అప్రకటిత సెన్సార్‌షిప్ అని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ వివాదం రాజకీయ అంశంగా మారింది. ఇంత వివాదం జరిగినా ఈ అంశంపై రాహుల్ గాంధీ ఒక్క ట్వీట్ కూడా వేయలేదు.ఈ ఘటనను ఖండించలేదు. సోదరి కుమారుడికి జరిగిన అవమానంపై రాహుల్ స్పందించకపోవడంపై బీజేపీ విమర్శలు చేస్తోంది. రాహుల్, ప్రియాంకా మధ్య విబేధాలున్నాయని ఆరోపిస్తోంది. ప్రస్తుతం రాహుల్ గాంధీ వియత్నాం పర్యటనలో ఉన్నారు. ఇది ఆయన వ్యక్తిగత పర్యటన. అందువల్లే ఆయన స్పందించలేదని కాంగ్రెస్ చెబుతోంది. ఇదే సమయంలో రాహుల్ గాంధీపై నమ్మకం లేని ప్రియాంకా గాంధీ.. తన కొడుకును సాఫ్ట్ లాంచ్ చేయాలనుకున్నారని కూడా బీజేపీ విమర్శిస్తోంది. కానీ, ఈ వాదనను కాంగ్రెస్ ఖండిస్తోంది. గత వారం రాహుల్, ప్రియాంకా కలిసి నిరసనల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే.

వేటపాలెం జడ్పీటీసీ నామినేషన్ వేసిన నవతరం పార్టీ

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా వేటపాలెం నవతరం పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీకి చెందిన చేనేత ముద్దు బిడ్డ దామర్ల ప్రకాష్ బాబు శుక్రవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ కి నామినేషన్ పత్రాలను అందజేశారు.అనంతరం దామర్ల ప్రకాష్ బాబు మాట్లాడుతూ.....వేటపాలెం మండలంలో చేనేత కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో నవతరం పార్టీ నుండి వేటపాలెం జడ్పీటీసీగా పోటీ చేస్తున్నానన్నారు.జడ్పీటీసీ ఎన్నికలలో చేనేత కార్మికులు, బడుగు,బలహీన వర్గాల ప్రజలు తనకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులు,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు నవతరం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ప్రకాష్ బాబు తెలిపారు.జడ్పీటీసీ ఎన్నికలలో నవతరం పార్టీ సత్తా చాటుతామని అన్నారు.ఈ నామినేషన్ కార్యక్రమంలో నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్ కె కరీం,నవతరం పార్టీ నాయకులు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో తాగునీటి కొరతకు చెక్.. 'గ్రీన్ వాటర్' సరఫరాకు జలమండలి ప్రణాళిక

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా శుద్ధి చేసిన మురుగునీటిని (ట్రీటెడ్ వాటర్) నిర్మాణ పనులు, పారిశ్రామిక అవసరాలు, రోడ్ల శుభ్రత వంటి పనులకు అందించేందుకు 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం నగర శివారులోని కోకాపేటలో ప్రత్యేకంగా ఒక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే, అత్యంత విలువైన తాగునీటిని ఇతర అవసరాలకు వాడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.ఈ ప్రణాళిక అమలు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె. అశోక్‌రెడ్డి గురువారం కోకాపేటలో పర్యటించారు. అక్కడి నీటి నాణ్యత పరీక్షల ప్రయోగశాలను సందర్శించి, శుద్ధి చేసిన నీటి నాణ్యతను ఎలా పరీక్షిస్తున్నారు, ఏయే ప్రమాణాలు పాటిస్తున్నారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలంటే నాణ్యత విషయంలో రాజీ పడరాదని, నిరంతర పర్యవేక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేశారు. జలమండలి అధికారులతో పాటు 'తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి' (టీజీఎస్‌పీసీబీ) అధికారులు సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నీటి పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు.నీటి నాణ్యత పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఎండీ అశోక్‌రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నీటి నాణ్యతను నేరుగా పర్యవేక్షించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ విధానం వల్ల పర్యవేక్షణలో పారదర్శకత పెరగడమే కాకుండా సరఫరా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహించవచ్చని వివరించారు.గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే ప్రక్రియపైనా అశోక్‌రెడ్డి పలు కీలక సూచనలు చేశారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటిని నింపేందుకు పరిమితులు విధించాలని ఆదేశించారు. ఏ ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారనే వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని, పరిమితికి మించి నీరు నింపకుండా ఆటోమేటిక్ కంట్రోల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ట్యాంకర్లు నిండిన తర్వాత అదనంగా మిగిలే నీరు వృథా కాకుండా, దాన్ని తిరిగి సమీపంలోని చెరువుకు మళ్లించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు.ఈ గ్రీన్ వాటర్ అనేది తాగునీటికి ప్రత్యామ్నాయం కాదని, కేవలం తాగడానికి అవసరం లేని పనులకు మాత్రమే వినియోగించాలని జలమండలి అధికారులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్లపై దుమ్ము నియంత్రణ, పార్కులు, హరితహారం మొక్కల సంరక్షణ వంటి పనులకు ఈ నీటిని ఉపయోగించేలా ప్రజలను, సంస్థలను ప్రోత్సహించనున్నారు. ప్రస్తుతం కోకాపేటలో ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుపై సాంకేతిక పరిశీలన జరుగుతోందని, త్వరలోనే దీని ఏర్పాటు, సరఫరా సామర్థ్యం వంటి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత

మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అత్యంత దయనీయ పరిస్థితుల్లో నివసిస్తున్న వారికి ముందుగా న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో ఇళ్లను కేటాయిస్తోందని పేర్కొన్నారు.అదేవిధంగా గౌరవెల్లి-గండిపల్లి ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయి, ఇప్పటివరకు ఎలాంటి ఇల్లు పొందని నిర్వాసితుల్లో భూమి ఉండి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి విస్తరణలో భాగంగా చిగురుమామిడి, సుందరగిరి తదితర ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుంచి జనగామ మార్గంలో అక్కన్నపేట మీదుగా రహదారి విస్తరణ తదితర కారణాలతో ఇళ్లు కోల్పోయిన అర్హులైన వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.హుస్నాబాద్ చౌటపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన వారికి అర్హత ఉండి ఇల్లు లేని వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు కేటాయించేల చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం:ఇళ్లు లేని నిరుపేదలకు, గుడిసెల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలకు, వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, రహదారి విస్తరణ కారణంగా నివాసాలను కోల్పోయిన అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, అత్యంత అవసరంలో ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

వరుసగా నాలుగో రోజూ నష్టాల్లోనే స్టాక్ మార్కెట్లు..

సెన్సెక్స్ 126 పాయింట్లు డౌన్

మొదటిపేజీ తరువాయి

భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ నష్టాల్లో ముగిశాయి. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 125.56 పాయింట్లు నష్టపోయి 73,123.83 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 87.65 పాయింట్లు క్షీణించి 22,600 వద్ద ముగిసింది. అంతర్జాతీయ పరిణామాలపై ఆందోళనలతో మదుపర్లు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడారు.మార్కెట్‌లో ప్రధాన సూచీలతో పోలిస్తే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎక్కువగా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 2.21 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.94 శాతం పడిపోయాయి. నిఫ్టీ షేర్లలో శ్రీరామ్ ఫైనాన్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో నిలిచాయి. మెటల్, ఆర్థిక రంగ షేర్ల బలహీనత కూడా సూచీలపై ప్రభావం చూపింది.రంగాల వారీగా చూస్తే మెటల్, రియల్టీ, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలో అమ్మకాలు అధికంగా జరిగాయి. నిఫ్టీ మెటల్, నిఫ్టీ రియల్టీ, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు అత్యధిక నష్టాలు నమోదు చేసిన రంగాల జాబితాలో నిలిచాయి. మరోవైపు ఐటీ షేర్లు కొంత స్థిరత్వాన్ని ప్రదర్శించాయి. ఇతర రంగాల సూచీలతో పోలిస్తే నిఫ్టీ ఐటీ తక్కువ నష్టాలతో ముగిసింది.ఇంట్రాడే కనిష్ఠ స్థాయి నుంచి సూచీ కోలుకోవడం 22,400-22,500 స్థాయిల వద్ద కొనుగోళ్ల మద్దతు ఉన్నట్లు సూచిస్తోందని విశ్లేషకులు పేర్కొన్నారు. అయితే 22,600 వద్ద ముగియడం ఇంకా బలహీన సంకేతమేనని అభిప్రాయపడ్డారు. నిఫ్టీ 22,500 స్థాయిని నిలబెట్టుకుంటే 22,800-22,900 వరకు కోలుకునే అవకాశం ఉందని, ఆ స్థాయిని కోల్పోతే 22,300, 22,200 వరకు పడిపోయే ప్రమాదం ఉందని అంచనా వేశారు. 22,900 పైన నిలకడగా ముగిసినప్పుడే ప్రస్తుత పతనం స్థిరపడుతోందనే సంకేతం లభిస్తుందని తెలిపారు.
ముందు రోజుల్లో ద్రవ్యోల్బణ ధోరణులు, వృద్ధి-ధరల పెరుగుదల మధ్య సమతుల్యత సాధించేందుకు ప్రధాన కేంద్ర బ్యాంకులు తీసుకునే నిర్ణయాలు మార్కెట్ల దిశను ప్రభావితం చేయనున్నాయని విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీల ఆదాయాలపై స్పష్టత, షేర్ల విలువలు ఆకర్షణీయంగా ఉండటం ఆధారంగా ఆయా షేర్లు, రంగాల్లో పెట్టుబడి అవకాశాలు కనిపించవచ్చని తెలిపారు.

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

-హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం
-మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
-ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన
-లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం
-లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్న సర్కార్

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు.నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కండి: అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 23 తర్వాత చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంకేతాలిచ్చారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సమావేశ వివరాలతో పాటు, సీడబ్ల్యూసీ కోరే ఎలాంటి సమాచారానికైనా సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని తీసుకునేందుకు, శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డి. శ్రీధర్ బాబు, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముగిసిన చంద్రబాబు, పవన్ కల్యాణ్ కీలక సమావేశం

మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమిలోని మూడు పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల అనంతరం క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై నేతలు సమీక్షించారు. ముఖ్యంగా, పలుచోట్ల రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో వారిని బుజ్జగించి, నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా పోటీ నుంచి తప్పించేలా చూడాలని నిర్ణయించారు.మిత్రపక్షాలు పూర్తి సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎక్కడా ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. అదేవిధంగా, ఫేక్ వాట్సాప్ గ్రూపుల ద్వారా జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా వీరి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

24 శనివారం అక్టోబర్ 2026

3

www.prajaveekshanam.in

టీ నర్సాపురం మండల రాజకీయాల్లో సంచలనం..

బంధం చర్ల ఎంపీటీసీ స్థానానికి టీడీపీ సీనియర్ నేత కాల్నీడి రాంబాబు నామినేషన్ దాఖలు!

-ఎంపీటీసీ గా బంధం చర్ల స్థానం రేసులో టీడీపీ సీనియర్ నేత కాల్నీడి రాంబాబు హవా!

-బంధం చర్ల ఎంపీటీసీ స్థానానికి ఘనంగా నామినేషన్ దాఖలు చేసిన కాల్నీడి రాంబాబు.

- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాష్ట్ర టీడీపీ సీనియర్ నేత శీలం వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి సోదరులు, తెలుగు యువత అధ్యక్షులు కాల్నీడి శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులు .

టీ నర్సాపురం, అక్టోబర్ 23:(ప్రజా వీక్షణం)



ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండల పరిధిలోని బంధం చర్ల ఎంపీటీసీ స్థానానికి జరిగిన నామినేషన్ ప్రక్రియ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను, ఆసక్తిని రేకెత్తించింది. టీడీపీ సీనియర్ నాయకులు, పార్టీలో ఎంతో అనుభవం ఉన్న కాల్నీడి రాంబాబు బంధం చర్ల ఎంపీటీసీ సభ్యులుగా అధికారికంగా తమ నామినేషన్‌ను అత్యంత ఘనంగా దాఖలు చేశారు. ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి టీ నర్సాపురం మండలంలోని నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. “జై తెలుగుదేశం”, “రాంబాబు నాయకత్వం వర్ధిల్లాలి” అంటూ నినాదాలు చేస్తూ వారు భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు మరియు స్థానిక నాయకుల బలమైన మద్దతుతో రాంబాబు ఈ నామినేషన్ వేయడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కీలక కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఉద్దండులైన మాజీ రాష్ట్ర స్థాయి సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు ప్రత్యక్షంగా హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మాజీ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు విచ్చేసి రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వాసిరెడ్డి రామ్మోహన్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక సంఘీభావం తెలిపారు. టీ నర్సాపురం తెలుగు యువత అధ్యక్షులు కాల్నీడి శ్రీనివాస్ యువతను సమాయత్తం చేస్తూ ముందుండి నడిపించగా, కాల్నీడి కుమార్ రాజా తదితర ప్రముఖులు, పార్టీ ముఖ్య నాయకులు, పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర మరియు మండల నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ కోసం దశాబ్దాలుగా కష్టపడుతున్న నిజమైన కార్యకర్తలకు, సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. బంధం చర్ల ఎంపీటీసీ స్థానంలో రాంబాబు ఘన విజయం సాధిస్తారని, మండలంలోని పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో, ఐక్యతతో శ్రమిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని తమకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్క రాష్ట్ర స్థాయి నేతకు, స్థానిక నాయకులకు, అభిమానులకు మరియు కార్యకర్తలకు కాల్నీడి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జంగారెడ్డిగూడెం వేదికగా ఘనంగా ‘ఎక్స్‌ప్రెస్ 24’ ఆన్‌లైన్ న్యూస్ యాప్ మరియు టీవీ ప్రారంభం!

అతిథులుగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు, మాజీ జెడ్పీటీసీ పాల్నాటి బాజ్జి

జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం):

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఎప్పటికప్పుడు తాజా వార్తలను అందించే లక్ష్యంతో రూపొందించిన నూతన ఆన్‌లైన్ న్యూస్ యాప్ మరియు టీవీ ‘ఎక్స్‌ప్రెస్ జంగారెడ్డిగూడెం వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ యోగా మాస్టర్ తగరం శ్రీనివాసరావు ఈ నూతన మీడియా సంస్థను స్థాపించారు. ఈ యాప్‌కు న్యూస్ యాంకర్‌గా ప్రముఖ టీవీ నటుడు నాని వ్యవహరిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మరియు మాజీ జెడ్పీటీసీ పొల్నాటి బాజ్జి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి యాప్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు మరియు పొల్నాటి బాజ్జి మాట్లాడుతూ... ప్రముఖ న్యూస్ యాప్‌ల మాదిరిగానే ‘ఎక్స్‌ప్రెస్ 24’ కూడా క్షణాల వ్యవధిలోనే ప్రజలకు నిజమైన వార్తలను అందించాలని ఆకాంక్షించారు. నిజాన్ని నిర్భయంగా వెలికితీస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ ఉపయోగపడే వార్తలతో అందరి మన్ననలు పొందాలని కోరారు. జంగారెడ్డిగూడెం ప్రాంతం నుండి మొట్టమొదటిసారిగా ప్రారంభమైన ఈ న్యూస్ యాప్ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని, భవిష్యత్తులో ఓ ప్రముఖ శాటిలైట్ ఛానల్‌గా ఎదగాలని వారు ఆశీర్వదించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ‘ఎక్స్‌ప్రెస్ 24’ అధినేత తగరం శ్రీనివాసరావు, యాంకర్ నాని, జంగారెడ్డిగూడెం మండల టీడీపీ అధ్యక్షుడు కుక్కల మాధవరావు, దాసరి శేషు తదితరులతో పాటు ఛానల్ సిబ్బంది, పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







సూర్యలంక బీచ్ లో ప్రాణాపాయ స్థితిలో యువకుడు - తక్షణమే స్పందించి కాపాడిన పోలీసులు

సముద్రపు అలల్లో కొట్టుకుపోతున్న తెలంగాణ యువకుడికి ఫస్ట్ ఎయిడ్ - ఏరియా ఆసుపత్రికి తరలింపు

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)



బాపట్ల సూర్యలంక బీచ్ లో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 2:45 గంటలకు ప్రమాదం తప్పింది. తెలంగాణ రాష్ట్రం, సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, బైరాన్ పల్లి గ్రామానికి చెందిన కొలిపాక శ్రీకాంత్ (తండ్రి కనకస్వామి, వయసు 25 సంవత్సరాలు) అనే యువకుడు సముద్ర స్నానం చేస్తూ అలల తాకిడికి కొట్టుకుపోయి మునిగిపోతుండగా బాపట్ల రూరల్ పీఎస్ అవుట్ పోస్ట్ పోలీసు సిబ్బంది మరియు మెరైన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గజ ఈతగాళ్లు అందరూ సంయుక్తంగా అతన్ని కాపాడారు. సముద్ర అలల్లో కొట్టుకుపోతున్న యువకుడిని గజ ఈతగాళ్ల సహాయంతో సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన పోలీసులు వెంటనే తుఫాన్ షెల్టర్ లో ఉన్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాపట్ల ఏరియా ఆసుపత్రికి పంపించారు. పోలీసుల పర్యవేక్షణ, సూర్యలంక అభివృద్ధిపై ప్రత్యేక వ్యాఖ్యలు: బాపట్ల సూర్యలంక బీచ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాపట్ల జిల్లా పోలీస్ అధికారులు, బాపట్ల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. పర్యాటకుల భద్రత కోసం అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లతో 24 గంటల నిఘా ఏర్పాటు చేయడం వల్లే ఈరోజు ఒక నిండు ప్రాణం నిలబడిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీల పర్యవేక్షణలో సూర్యలంక బీచ్ ను వేల కోట్ల రూపాయలతో అన్ని వసతులతో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. గోవాకు దీటుగా టూరిస్టులకు అన్ని రకాల సౌకర్యాలు,భద్రతా ఏర్పాట్లు కల్పించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. దీంతో సూర్యలంక బీచ్ రోజురోజుకూ పర్యాటకులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన ప్రాంతంగా మారుతోంది. ప్రాణాలకు తెగించి యువకుడిని కాపాడిన బాపట్ల అవుట్ పోస్ట్ పోలీసులు, మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లను జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.



26వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి కోదాటి నాగలక్ష్మి ప్రచారం జోరు.

గౌను గుర్తుకే మన ఓటు అంటూ హోరెత్తిస్తున్న కాలనీ.

నందిగామ, అక్టోబర్ 23:(ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో 26వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన కోదాటి నాగలక్ష్మి (వైఫ్ ఆఫ్ మలయప్ప) ప్రచారం జోరుగా సాగుతోంది. రిజర్వేషన్ ఎట్టి కావడంతో ఈ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఆమె, మొదటి రోజు నుంచే దూసుకెళ్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచే కాలనీలో ప్రతి వీధి, ప్రతి గడప తిరుగుతూ “గౌను గుర్తుకే మన ఓటు అభివృద్ధికే మన ఓటు” అంటూ నినాదాలతో ప్రచారం నిర్వహించారు. తన గుర్తు గౌను గుర్తు అని తెలియజేస్తూ, పాంప్లెట్లు పంచుతూ ఓటర్లను కలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి గడప కోదాటి నాగలక్ష్మి కి హారతులు ఇచ్చి స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఎస్టీ సామాజిక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాలనీ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా కోదాటి నాగలక్ష్మి మాట్లాడుతూ. దశాబ్దాలుగా ఎస్టీ సామాజిక వర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. నాయకులు వస్తున్నారు, పోతున్నారు తప్ప మన సమస్యలు పట్టించుకున్న వారు లేరు. మన బతుకులను మనమే మార్చుకోవాలి. నాయకులను నమ్ముకుంటే అట్టడుగునే మిగిలిపోతాం. మనలో నుంచి అధికారంలోకి వచ్చి ప్రభుత్వంతో పోరాడి పనులు చేయించుకుందాం. ఒక్కసారి నన్ను నమ్మి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి. అభివృద్ధే నా లక్ష్యం, ప్రజా సమస్యలే నాకు ముఖ్యం” అని కోరారు. చదువుకున్న విద్యావంతురాలైన కోదాటి నాగలక్ష్మిని గెలిపించుకుంటే కాలనీకి అభివృద్ధి జరుగుతుందని, స్థానిక సమస్యలను ప్రభుత్వంతో పోరాడి మరీ పరిష్కరిస్తుందని కాలనీ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అభిమానులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

ఖాజీ పాలెం ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా షాలిని

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం ఎంపీటీసీ సెగ్మెంట్ కు స్వతంత్ర అభ్యర్థిగా కాజీ పాలెం శివారు మండేవారిపాలెం గ్రామానికి చెందిన దోనే పూడి శాలిని నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఖాజీపాలెం గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గత రెండు సంవత్సరాలుగా ఖాజీపాలెం శివారు మండేవారి పాలెం లో ప్రభుత్వ రేషన్ దుకాణాన్ని నిర్వహిస్తూ ప్రస్తుతం రేషన్ దుకాణానికి సైతం రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా కాజీ పాలెం ఎంపీటీసీ సెగ్మెంట్లో పోటీ చేయడం గమనార్హం. రేషన్ దుకాణం రాజీనామా చేసి పోటీ చేయడం పట్ల పలువురు షాలినికి అభినందనలు తెలియజేస్తున్నారు.



బాపట్ల రెడ్ క్రాస్ భవన్ లో ఉచిత హోమియో వైద్య శిబిరం

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనం నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ రోగులను పరిశీలించి, అనంతరం ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకు, అలాగే వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన మరియు ఎలాంటి దుష్ప్రభావాలు లేని ఉచిత ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ డి. విజయ రాజు, రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, మరియు సిబ్బంది నవనీతం, రాజేష్, సిఫోరా, లావణ్య, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.





ప్రజావీక్షణం
దినపత్రిక

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ..

దేవరకద్ర అక్టోబర్ 2 3 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధికి చెందిన నాగుల చిట్టెమ్మకు దేవరకద్ర శాసనసభ్యులు జిమ్మెర్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆమె ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, కౌన్సిలర్లు రామ్‌అంజి, బాలరాజు, మున్సిపాలిటీ మేనేజర్ శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అమ్మవారికి పూజలు..

దేవరకద్ర అక్టోబర్ 23 ప్రజావిక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర్ శర్మ అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి మహిళలు ఆలయ ప్రకటనలో కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. అనంతరం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు మహిళలు పాల్గొన్నారు.



ఆరుగోలను విజయదుర్గమ్మ సన్నిధిలో భారీ అన్నసమారాధన

అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తజనం

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగొలను గ్రామంలో కొలువైన విజయదుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి చల్లని దీవెనలు, కృపాకటాక్షాలు సర్వజనులపై ప్రసరించాలని ఆకాంక్షిస్తూ గ్రామ మాజీ సర్పంచి నూకల బుల్లియ్య, నూకల ధనకృష్ణ సోదరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి, అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ముందుగా భక్తులు విజయదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తజనంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.





ఏలూరు రాజకీయాల్లో హైటెన్షన్!



-ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో క్యూ కట్టిన కూటమి నేతలు

- స్థానిక సంస్థల ఎన్నికలపై ఉత్కంఠ .. జడ్పీ పీఠం రేసులో తీవ్ర పోటీ

-సమన్వయంతో ముందుకు వెళ్లి 100% స్ట్రైక్ రేట్ సాధించాలి: ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టీకరణ

ఏలూరు (అక్టోబర్ 23):(ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలక దశకు చేరిన వేళ.. ఏలూరు పార్లమెంట్ పరిధిలోని రాజకీయాలు మరింత వేగవంతం అవుతున్న తరుణంలో జడ్పీ చైర్మన్ అభ్యర్థి ఎంపికపై సస్పెన్స్ కొనసాగుతుండటం, పలు మండలాల్లో టికెట్ల కోసం ఆశావహుల మధ్య పోటీ తీవ్రతరమైన నేపథ్యంలో.. గత రెండు రోజులుగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాసానికి కూటమి నేతలు క్యూ కట్టారు. శుక్రవారం నాడు ఏలూరు జిల్లాకు చెందిన పలువురు కీలక ఎమ్మెల్యేలు, నాయకులు ఎంపీని కలిసి రాజకీయ పరిస్థితులపై చర్చించారు. మహానేతల వరుస భేటీలు.. మధ్యాహ్నం 2 గంటల సమయంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బడేటి చంటి.. ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌తో భేటీ అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సమన్వయ ధోరణిపై చర్చించారు. ఉదయం 10 గంటలకు కూటమి తరఫున ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జనసేన నేత రెడ్డి అప్పలనాయుడు ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి నగర రాజకీయ పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన ఘన విజయం సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. మధ్యాహ్నం 12 గంటలకు ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ఎంపీతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు ఉంగుటూరు జడ్పీటీసీ స్థానానికి నామినేషన్ వేసిన బీజేపీ మహిళా నేత మాలతీరాణి కూడా ఎంపీని కలిశారు.మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి ఎంపీని కలిసి, తన కుమార్తె జాహ్నవిని జడ్పీ చైర్మన్ అభ్యర్థిగా బలపరచాలని కోరారు. ఇప్పటికే జడ్పీ చైర్మన్ రేసులో ఉన్న మాగంటి బాబు కుటుంబ సభ్యులు, చింతమనేని కుమార్తె నవ్యశ్రీ, నూజీవీడుకు చెందిన అట్లూరి రమేష్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు జగ్గవరపు ముత్తారెడ్డి తదితరులు సైతం ఎంపీని కలిసి తమ మద్దతును కోరిన వారిలో ఉన్నారు.ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఎవరైనా సరే పార్టీ గీత దాటకుండా, కూటమి పార్టీల నేతలతో సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఒకవేళ ఎక్కడైనా తిరుగుబాటు (రెబల్) అభ్యర్థులు రంగంలో ఉంటే, వెంటనే వారితో మాట్లాడి నామినేషన్లు ఉపసంహరించుకునేలా ఒప్పించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

కూటమిలో కుమ్ములాట

జన సైనికులకి న్యాయం చేయండి అని అడుగుతున్నా పరిటాల గ్రామ జనసైనికుడు పురమా.కాలేశ్వర

పరిటాల అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో ఓ జన సైనికుడి ఆవేదన దశాబ్ద కాలంగా జనసేన పార్టీలో క్రియాశీలకంగా సభ్యత్వం కొనసాగించి స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల నియమావళి నిబంధనలో జనసైనికుడిగా పాల్గొంటూ కూటమి పర్వతం అధికారంలో ఉన్న విధానంలో స్థానిక సంస్థల ఎన్నికలలో నిబద్ధత ప్రకారం 20 శాతాన్ని కేటాయించాల్సిన తెలుగుదేశం పార్టీ విధానాన్ని తుంగలో తొక్కి జన సైనికులకు ఏ విధంగా కూడా ప్రాధాన్యత ఇవ్వకుండా నాలుగు జడ్పీటీసీలకు మిగతా ఎంపీటీసీలకు అన్ని వార్డులలో వారే నామినేషన్లు వేసి జనసైనికులు ప్రాధాన్యత ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తపరిచిన జనసైనికుడు పురమా.కాళేశ్వర ఈ రకమైనటువంటి పద్ధతిని 2019 నుండి 2024 వరకు మేము చేసిన పోరాటంలో 2024లో సాధించిన జనసేన విజయం ఎంతో గర్వాన్ని ఇచ్చిందనిఆ విజయంతో ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనాలని అనే ఉత్సాహాన్ని సైతం ఎంతో నిబద్ధతను కలిగి రాజకీయ జీవితాన్ని ప్రారంభించాలని ఆశతో యువతకికూటమిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కఠినంగా వ్యవహరిస్తున్నారని జన సైనికులను ఇబ్బందులు పెడుతున్నారని జన సైనికులకు ఏ విధమైనటువంటి



ప్రాధాన్యతను ఇవ్వటం లేదని ఆవేదన చెంది అందుకుగాను కనీసం రానున్న పంచాయితీ ఎలక్షన్లోనైనా సరే జన సైనికులకి మద్దతు పలికితారనే ఉద్దేశంతో. కూటమిలోని అంత భాగమైన తెలుగుదేశం పార్టీ వాళ్ళ దౌర్జన్యాలని ఆగడాలని అరికట్టాలని ఉద్దేశంతో ఎక్కడ పార్టీ సిద్ధాంతాలకు భంగం కలగకుండా పార్టీ నిర్ణయించిన సిద్ధాంతాలకు లోబడి తనకు తానుగా శిక్ష వేసుకుంటూ అమరణ నిరాహార దీక్ష చేస్తున్నానని తెలియపరిచిన కుర్మా.కాలేశ్వరరావు మా జన సైనికులకు నందిగామ నియోజకవర్గంలో ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తింపు ఇవ్వకుండా చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఆగడాలను అరికట్టాలని వాళ్లు కూడా పుత్తు ధర్మాన్ని పాటించి మాకు ఇవ్వాల్సిన 20% ఎన్నికల నియమ నివా నియమ నిబంధనలను పాటించే విధంగా మా పొత్తు ధర్మాన్ని కాపాడుతారని మా అధినాయకత్వం నుండి గాని నందిగామ నియోజకవర్గం సమన్వయకర్త నుండి గాని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వారి వద్ద నుంచి గాని హామీ వచ్చేవరకు ఈ అంగర్ స్ట్రైక్ అమర నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలియపరిచిన పురమా కాళేశ్వర.తెలియజేశారు

జీలుగుమిల్లి మండలంలో ఉత్కంఠ రేకెత్తిస్తున్న స్థానిక ఎన్నికల రాజకీయం!

సీపీఎం దూకుడు: కీలక ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసిన సీపీఎం అభ్యర్థులు



జీలుగుమిల్లి, అక్టోబర్ 23:(ప్రజా వీక్షణం)

స్థానిక సంస్థల ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతున్న వేళ,ఏలూరు జిల్లాలోని జీలుగుమిల్లి మండల రాజకీయాల్లో సీపీఎం పార్టీ సరికొత్త జోరు ప్రదర్శిస్తోంది. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల పక్షాన నిలిచే నిజమైన నాయకత్వాన్ని బరిలోకి దింపుతున్న సీపీఎం పార్టీ... తాజాగా జీలుగుమిల్లి మండలంలోని అత్యంత కీలకమైన రెండు ఎంపీటీసీ స్థానాలకు తమ అధికారిక అభ్యర్థులతో నామినేషన్లు వేయించి రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు తెరలేపింది.శ్రామిక ప్రజల హక్కుల సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీపీఎం పార్టీ అభ్యర్థుల నామినేషన్లతో జీలుగుమిల్లి మండలంలో ఒక్కసారిగా ఎన్నికల హీట్ అమాంతం పెరిగిపోయింది.

జీలుగుమిల్లి మండలంలోని ప్రముఖ ప్రాంతమైన వంక వారి గూడెం ఎంపీటీసీ స్థానం నుంచి సీపీఎం పార్టీ బలపరిచిన సమర్థుడైన గిరిజన నేత తెల్లం సంకరుడు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. ప్రజా సమస్యల పట్ల స్పందించే తత్వం, అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటాలు స్థానికంగా ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. ఈ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం పార్టీ శ్రేణులు పోరాడుతున్నాయి.అలాగే మరోవైపు అంకన్న గూడెం ఎంపీటీసీ స్థానం నుంచి సీపీఎం పార్టీ తరపున సోదెం రామలక్ష్మి అధికారికంగా నామినేషన్ వేశారు. స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, మహిళా గొంతుకగా నిలవడంలో ఆమె ముందు వరుసలో ఉంటారు. ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ఆమె బరిలోకి దిగుతుండటంతో స్థానిక ఓటర్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది.ఈ ఇద్దరు సీపీఎం అభ్యర్థుల నామినేషన్లతో జీలుగుమిల్లి మండలంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. సంక్షేమం, అవినీతి రహిత పాలన, స్థానిక అభివృద్ధి అజెండాగా ప్రజల్లోకి వెళ్లేందుకు సీపీఎం నాయకులు, కార్యకర్తలు పకడ్బందీ ప్రణాళికలు రచిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ ఎన్నికల పోరు మరింత హోరాహోరీగా సాగే అవకాశం ఉంది!

ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS
24 శనివారం అక్టోబర్ 2026
5
www.prajaveekshanam.in

జీలుగుమిల్లిలో ఉత్సాహంగా ఎంపీటీసీ కూటమి అభ్యర్థుల నామినేషన్ల పర్వం!





- ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నాయకత్వంలో ఘనంగా సాగిన మహా ర్యాలీ


- శ్రీ జగదాంబ అమ్మవారి దివ్య ఆశీస్సులతో బరిలోకి దిగిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు

పోలవరం, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం):

స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో అధికార కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) పక్షాన అడుగులు వేగంగా పడుతున్నాయి. పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల పర్వం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, ఒక పండుగలా సాగింది. స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రత్యక్ష పర్యవేక్షణలో కూటమి శ్రేణులు భారీ ర్యాలీగా తరలివెళ్లి తమ నామినేషన్లను అధికారికంగా దాఖలు చేశాయి. నామినేషన్ల పర్వం ప్రారంభానికి ముందు బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో గుమిగూడగా, అక్కడి నుంచి ప్రారంభమైన మహా ర్యాలీ జీలుగుమిల్లి ప్రధాన కూడలి వరకు కోలాహలంగా సాగింది. ఈ సందర్భంగా అభ్యర్థులు, నాయకులు తొలుత స్థానిక ప్రముఖ శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కూటమి విజయధ్వంకా మోగించాలని, ప్రజలకు మెరుగైన పాలన అందించే శక్తిని ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు.అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం ప్రారంభమైన ర్యాలీలో తీన్మార్ డప్పుల చప్పుళ్లు, బాణాసంచా పేలుళ్లు, జోష్ నింపే నినాదాలు మార్మోగాయి. కార్యకర్తల కేరింతలతో జీలుగుమిల్లి వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించగా, ఈ భారీ ర్యాలీ నేరుగా జీలుగుమిల్లి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుంది. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కూటమి అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను అందజేశారు. అధికారుల పరిశీలన అనంతరం నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.మండల వ్యాప్తంగా వివిధ స్థానాలకు కూటమి తరఫున నామినేషన్లు దాఖలు చేసిన ఎంపీటీసీ అభ్యర్థుల పూర్తి జాబితా పరిశీలిస్తే... జీలుగుమిల్లి స్థానం నుంచి కారం సుజాత, కామయ్యపాలెం నుంచి సోదేం విజయకుమారి, వంకవారిగూడెం నుంచి కుంజా రాంబాబు, తాటియాకులగూడెం నుంచి జాస్తి హేమ, రాచాన్నగూడెం నుంచి వెన్నెం మాధవి, అంకన్నగూడెం నుంచి జమ్మి గోపి, ములగలంపల్లి నుంచి వనమా శాంతి, మరియు దర్భగూడెం స్థానం నుంచి పద్దం వెంకటకృష్ణ తమ పత్రాలను సమర్పించారు.ఈ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల మధ్య సంపూర్ణ సమన్వయం ఉందనే సంకేతాన్ని ఇస్తూ సాగిన ఈ భారీ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి ప్రముఖ కూటమి నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి అభ్యర్థులకు అండగా నిలిచారు. గడ్డమనగు రవికుమార్, పసుపులేటి రాము, సుంకవల్లి సాయి, బండారు అనిల్ కుమార్, ఉండవల్లి సోమసుందరం, జాస్తి సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, గుడపాటి పుల్లయ్య, గుడపాటి అరుణ్ కుమార్, పానుగంటి శ్రీను, నాలి శ్రీను, సంకుల రామకృష్ణ, గూడెల్లి లక్ష్మీనారాయణ, కోర్స దుర్గారావు, తమ్మన సాంబ, చాపా రవి, మరీదు కొండయ్య, పండు, నారాయణ, కుంజా రమేష్, వీరంకి వెంకటేశ్వరరావు, కిరణ్, రాయి సుబ్బారావు, వనమా రాంబాబు, చప్పిడి హరికృష్ణ, చిర్రి శ్రీను, కోలా మధు, రూపా సత్యనారాయణ, కొప్పుల శ్రీకాంత్, సొంటి రామకృష్ణ, కక్కిరాల శ్రీను, సాదు చెన్నారావు, మందపాటి సూర్య, పేరుబోయిన దాము, భరగడ రాజు, మద్దాల రమేష్, దేవుడు శ్రీను తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వ్యూహాత్మక అడుగులు, మూడు పార్టీల నాయకుల సమష్టి కృషితో జీలుగుమిల్లి మండలంలో కూటమి అభ్యర్థుల విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ పరిశీలకులు భావిస్తుండగా, నామినేషన్ల రోజు జరిగిన ఈ భారీ ప్రదర్శనతో ప్రత్యర్థి పార్టీలకు కూటమి తన సత్తా ఏంటో స్పష్టమైన సందేశం పంపిందని నియోజకవర్గంలో జోరుగా చర్చ సాగుతోంది.

13 వ రోజు శ్రీ మహాకాళి స్వరూపంలోదర్శనమిచ్చిన బగళాముఖి అమ్మవారు

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)



బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో వైభవముగా జరుగుతున్న శ్రీ శరత్కాల షోదశ యజ్ఞకార్యక్రమాలలో 13వరోజు శ్రీ మహాకాళిగా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. శుక్రవారం జరిగిన కార్యక్రమాలలో విజయవాడకు చెందిన దేశ్ పాల్ సింగ్ దంపతులు ప్రధాన ఉభయ దాతలుగావ్యవహించారని వచ్చిన భక్తులకు అన్నదానము, రాత్రి ప్రసాదములు అల్పాహార వితరణ ఏర్పాట్లు చేశామని అనేక గ్రామాల నుండి మహిళా సంఘాలవారు భక్తులకు కావాల్సిన అన్నదానం,ప్రసాదం, మంచినీరు దర్శనం వంటి ఏర్పాట్లు విషయాలలో సహకరించారని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి ఈవో జి నరసింహమూర్తి తెలియ పరిచారు.

ఎన్నికల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం బాపట్ల జిల్లా కలెక్టరేట్, బాపట్ల,చీరాల,రేపల్లె ఆర్ డి ఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు.ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.ముఖ్యమైన సంప్రదింపు నంబర్లు:

- జిల్లా కంట్రోల్ రూమ్: 08643-220226
- వాట్సాప్ నంబర్: 8712417880
- రేపల్లె డివిజన్ హెల్ప్‌లైన్: 9440780426
- ల్యాండ్‌లైన్: 08648-293795
- ఆర్డీవో కార్యాలయం, చీరాల: 87126 55910
- ఆర్డీవో కార్యాలయం, బాపట్ల: 9493803524

ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు తమ ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని చూచించారు.

నామినేషన్లు సందర్భంగా ఏమైనా ఇబ్బందులు ఉన్నాను ఎవరికైనా సెక్యూరిటీ అవసరమైనను సంబంధిత నెంబర్ కి కాల్ చేసిన వెంటనే సెక్యూరిటీని అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి చూచించారు.

జనసేన జడ్పీటీసీ అభ్యర్థిగా యర్ణం సరోజినీ నామినేషన్ !

కుక్కునూరు, అక్టోబర్ 23:(ప్రజా వీక్షణం)



కుక్కునూరు మండల రాజకీయాల్లో సరికొత్త జోష్ నింపుతూ... స్థానిక జడ్పీటీసీ స్థానానికి జనసేన పార్టీ అధికారిక అభ్యర్థిగా యర్ణం సరోజినీ శుక్రవారం (అక్టోబర్ 23) ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పర్వం చివరి దశకు చేరుకున్న తరుణంలో ఆమె ఈ ప్రక్రియను పూర్తి చేయడంతో, కుక్కునూరు మండలంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల దాఖలుకు శుక్రవారమే చివరి రోజు కావడంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో యర్ణం సరోజినీ జనసేన పార్టీ నాయకులు, ముఖ్య మద్దతుదారులతో కలిసి ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అధికారికంగా అందజేశారు. అన్ని లాంఛనాలను పూర్తి చేసి నామినేషన్ పత్రాలను సక్రమంగా సమర్పించినట్లు ఆమె తెలిపారు.సరోజినీ నామినేషన్ దాఖలు కార్యక్రమం సందర్భంగా కుక్కునూరు మండలంలో పండుగ వాతావరణం కనిపించింది. జనసేన పార్టీ నాయకులు, స్థానిక కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆమెకు ఘనంగా సంఘీభావం తెలిపారు. కార్యకర్తల కేరింతలు, పార్టీ జెండాల నడుమ సాగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిందాబాద్ అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో పరిషత్ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది.జనసేన పార్టీ తరఫున యర్ణం సరోజినీ జడ్పీటీసీ బరిలో నిలవడం ద్వారా కుక్కునూరు మండల రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ఇప్పటివరకు ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ, టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే ప్రధానంగా పోటీ ఉంటుందని భావించారు. అయితే ఇప్పుడు జనసేన కూడా బలమైన అభ్యర్థిని బరిలోకి దించడంతో ఇక్కడ పోటీ చతుర్ముఖ పోరుగా మారింది. ప్రతి పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో... గెలుపు కోసం అన్ని పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. దీనివల్ల కుక్కునూరు జడ్పీటీసీ పోరు అత్యంత రసవత్తరంగా, హోరాహోరీగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది.

భజన బృందానికి భజన తాళాలు అందజేత...

-భజనలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయి..

-సద్గురు త్యాగరాజ స్వామి కళా సమితి అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్..

దేవరకద్ర అక్టోబర్ 23 ప్రజా వీక్షణం

ప్రతి ఒక్కరిలో భజన కార్యక్రమాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి కళా సమితి అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ అన్నారు. దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన భజన బృందం సభ్యులకు శుక్రవారం అశ్విని చంద్రశేఖర్ తన సొంత ఖర్చులతో భజన తాళాలను వితరణ గా అందించారు. ఈ సందర్భంగా అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భక్తి భావాన్ని పెంపొందించేందుకు భజన కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తున్నాయని అన్నారు. యాంత్రిక యుగంలో మనిషిలో ఒత్తిడిని , ఆందోళనలు దూరం చేసేందుకు భజనలు తోడ్పాడుతాయని అన్నారు. భజన కార్యక్రమాలు సోదర భావాన్ని , ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు రాజన్న గౌడ్, బి సాయిలు, చిన్నయ్య, బాల కొండయ్య, జంగ బుచ్చన్న, వాకిటి రాములు తదితరులు పాల్గొన్నారు.

కుక్కునూరు జడ్పీటీసీ స్థానానికి ఘనంగా వైఎస్సార్‌సీపీ నామినేషన్ల దాఖలు!

- భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు.. జోరుగా ఎన్నికల ప్రచారం

- భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని నేతల ధీమా

కుక్కునూరు అక్టోబర్ 23(ప్రజా వీక్షణం)



ఏలూరు జిల్లాలోని ప్రతిష్టాత్మక కుక్కునూరు మండలం జడ్పీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ల ప్రక్రియ అత్యంత ఘనంగా మరియు ఉత్సాహపూరిత వాతావరణంలో ముగిసింది. మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఈ నామినేషన్ల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారిక జడ్పీటీసీ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు:మొదటి అభ్యర్థిగా: చిలక రాణి భానుప్రసాద్‌రెండో అభ్యర్థిగా (సెకండ్ నామినేషన్): గద్దల భవాని రాము నామినేషన్ వేయటం జరిగింది అలాగే ఈ భారీ నామినేషన్ల కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేలా చంటి నాయుడు, కుక్కునూరు మండల ఉపాధ్యక్షులు మాదిరాజు వెంకన్నబాబు, యూత్ అధ్యక్షులు చేకూరి నవీన్ వర్మ, కుక్కునూరు మాజీ సర్పంచ్ వెల్పుల శ్రీనివాసరావు తదితర ప్రముఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు వందలాదిగా కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. కుక్కునూరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అపూర్వమైన మరియు అసాధారణమైన ఆదరణ లభిస్తోందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా భావిస్తూ, రాబోయే ఎన్నికల్లో కుక్కునూరు మండల జడ్పీటీసీ స్థానాన్ని అత్యంత భారీ మరియు చారిత్రాత్మక మెజారిటీతో ఘనవిజయం సాధించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ల సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంతం అంతా వైఎస్సార్‌సీపీ శ్రేణుల నినాదాలతో హోరెత్తింది.



ప్రజావీక్షణం
దినపత్రిక

గ్రామాభివృద్ధికి పాటుపడండి

ప్రజాభిమానం పొందిన నాయకులను ఏకగ్రీవంగా ఎంపిక చేసుకోండి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజాభిమానం పొందిన నాయకులను ప్రజాస్వామ్యబద్ధంగా ఏకగ్రీవంగా ఎంపిక చేసుకుని గ్రామాభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.తాడేపల్లిగూడెం మండలం మోదుగగుంట గ్రామానికి చెందిన పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కామన గణపతి ఆధ్వర్యంలో శుక్రవారం జనసేన పార్టీలో చేరారు. సుమారు 100 మంది కార్యకర్తలు జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరగా, ఆయన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ పాలన, పారదర్శకత పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్న నాయకులకు ఎల్లప్పుడూ స్వాగతం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెలను ప్రగతికి పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం సొసైటీ అధ్యక్షుడు సిద్ధ వీర్రాజు, మాజీ సర్పంచి ఏపూరి సత్యనారాయణ, కట్ట జానకిరామయ్య, నాయకులు దాసరి చిలకరాజు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు..



రామకృష్ణాపురంలో ఘనంగా శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు

దసరా నవరాత్రులను విజయవంతంగా నిర్వహించిన యువత...

లడ్డు వేలంపాట దక్కించుకున్న మోకా పృథ్వి (నాని)

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

బాపట్ల పట్టణంలోని రామకృష్ణాపురం ఒకటో వార్డులో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద తొలిసారిగా నిర్వహించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం గురువారం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఊరేగింపులో యువత, భక్తులు ఉత్సాహంగా పాల్గొని కనకదుర్గమ్మ అమ్మవారిని డప్పులు, వాయిద్యాల నడుమ ఊరేగించారు.ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మోక పృథ్వీ (నాని) రూ.40,000లకు లడ్డూను దక్కించుకున్నారు. యువత సమష్టి కృషితో దసరా నవరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యువత , స్థానిక భక్తులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొని శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపును విజయవంతం చేశారు.



నందిగామ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

నందిగామ: అక్టోబర్ 23, (ప్రజావీక్షణం)



నందిగామ పురపాలక సంఘ పరిధిలోని 32 వార్డులతో పాటు చైర్‌పర్సన్ పదవికి పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఈ నెల 25వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత సంబంధిత ఎన్నికల అధికారుల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు తెలిపారు.నవంబర్ 1న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు, నవంబర్ 3న ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ప్రకటనను విడుదల చేసినట్లు. జి.లోవరాజు తెలిపారు

అలంపురంలో కూటమి అభ్యర్థుల ప్రచార జోరు

ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం ఇంటింటి ప్రచారం



తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో పరిషత్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్, ఎంపీపీ అభ్యర్థి రామలక్ష్మి తరఫున ఆమె భర్త పుల్లా బాబీ, ఎంపీటీసీ-1 అభ్యర్థి ఆంజనేయులు కలిసి ప్రచారాన్ని శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి తనబుద్ధి రవికిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఎన్నికల బరిలోకి దిగినట్లు తెలిపారు. తమకు అవకాశం కల్పిస్తే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.ఎంపీపీ అభ్యర్థి రామలక్ష్మి తరఫున ఆమె భర్త పుల్లా బాబీ మాట్లాడుతూ ప్రజల ఆదరణే తమ బలమని అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని, ప్రజలు నమ్మకంతో అవకాశం కల్పిస్తే వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు.ఎంపీటీసీ-1 అభ్యర్థి ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రాధాన్యమిస్తానని, తనకు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న సీనియర్ రాజకీయ నాయకుడు తనబుద్ధి భోగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు తమ ఆశీస్సులు అందించి అభ్యర్థులను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికీ తిరిగారు. దీంతో అలంపురం గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

తిరుమలాదేవిపేట రెండొవ అభ్యర్థిగా సీతారాముడి గెలుపును ఎవరూ ఆపలేరు..

-కూటమి ఐక్యతతో తిరుగులేని విజయం సాధిస్తాం: టీడీపీ నేత వీరేశలింగం ధీమా!

-కూటమిదే విజయం:ఘనంగా జనసేన అభ్యర్థి కలపాల సీతారాముడు నామినేషన్!

తిరుమలదేవిపేట అక్టోబర్ 23(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా రాజకీయాల్లో సరికొత్త జోష్ నింపుతూ... టి.నర్సాపురం మండలం తిరుమలరావుపేట రాజకీయ జనసేన యవనికపై ఉత్కంఠ తారాస్థాయికి చేరింది. స్థానిక సంస్థల ఎన్నికల సమరం రసవత్తరంగా మారుతున్న తరుణంలో, జనసేన పార్టీ తరఫున తిరుమలరావుపేట ఎంపీటీసీ రెండో అభ్యర్థిగా బరిలోకి దిగిన ప్రజానేత కలపాల సీతారాముడు కూటమి పార్టీల ముఖ్యనాయకుల సమక్షంలో అత్యంత వైభవంగా, శ్రేణుల జేజేశారుల నడుమ తన నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు.నామినేషన్ పర్వాన్ని పురస్కరించుకుని తిరుమలరావుపేట గ్రామం కూటమి ఉమ్మడి జెండాలతో పసుపు, జనసేన వర్ణాల మయంగా మారింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన సైనికులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నామినేషన్ కేంద్రానికి విజయగర్వంతో కదిలిన కలపాల సీతారాముడికి కూటమి శ్రేణులు పూలవర్షం కురిపిస్తూ, గజమాలతో ఘన స్వాగతం పలికాయి. "జై జనసేన.. జై చంద్రబాబు.. జై పవన్ కళ్యాణ్" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. నామినేషన్ ప్రక్రియ దిగ్విజయంగా ముగిసిన వెంటనే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వీరేశలింగం స్వయంగా అభ్యర్థి కలపాల సీతారాముడిని కి ప్రత్యేక



శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముడి గెలుపే లక్ష్యంగా కూటమి శ్రేణులంతా ఒకేతాటిపై నిలబడి సైనికులా కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు.
అంతేకాకుండా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్కంఠభరిత సభలో టీడీపీ సీనియర్ నాయకులు వీరేశలింగం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగెత్తిస్తోందని కొనియాడారు. గ్రామస్థాయిలో అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందాలంటే, మరింత వేగంగా అభివృద్ధి జరగాలంటే.. కూటమి బలపరిచిన అభ్యర్థుల గెలుపు అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా నిలవడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక నామినేషన్ కార్యక్రమంలో కూటమి పార్టీల తరఫున పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు క్రియాశీలకంగా పాల్గొని అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వీరిలో టీడీపీ సీనియర్ నాయకులు వీరేశలింగంతో పాటు, ప్రముఖ కూటమి నాయకులు యెల్లిన హరిబాబు, పెండ్యాల ప్రసాద్, వరుకూటి రాజేష్, రాజనాల సుబ్బారావు, అడపా నాగరాజు, ఆళ్ల బాలాజీ తదితర ప్రముఖులు పెద్ద సంఖ్యలో కదలివచ్చారు. నామినేషన్ అనంతర సమావేశంలో నాయకులందరూ ఏకకంఠంతో మాట్లాడుతూ.. తిరుమలరావుపేట ఎంపీటీసీ టూ స్థానంలో కూటమి అభ్యర్థి కలపాల సీతారాముడి విజయం లాంఛనమేనని ధీమా వ్యక్తం చేశారు. కూటమి పార్టీల ఐక్యత రాబోయే ఎన్నికల్లో తిరుగులేని ప్రభంజనం సృష్టిస్తుందని స్థానిక రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

జనాభా లెక్కల సేకరణ సమగ్రంగా, సక్రమంగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి,

(ప్రజా వీక్షణం), అక్టోబర్ 23:

జిల్లాలో జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను సమగ్రంగా, పకడ్బందీగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన జనాభా లెక్కల సేకరణ (సెన్సెస్) ఫేజ్-2 శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, మాస్టర్ ట్రైనర్లకు, సూపర్ వైజర్లకు, ఎన్యుమరేటర్లకు జనాభా లెక్కల సేకరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన హౌస్ లిస్టింగ్, ఫేజ్-1 ప్రక్రియ విజయవంతంగా చేశారని అదే స్ఫూర్తితో సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. రాబోయే ఫేజ్-2



జనాభా లెక్కల సేకరణ దేశానికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. జనగణన ద్వారా సేకరించే వివరాలు భవిష్యత్తు ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని, ఈ ప్రక్రియను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఈసారి జనాభా లెక్కల సేకరణలో డిజిటల్ విధానానికి ప్రాధాన్యత ఉంటుందని, మొబైల్ యాప్ ద్వారా వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సదుపాయంతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు సంబంధించిన అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన



ఉండాలని సూచించారు. ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు, పాపులేషన్ ఎన్యుమరేటర్లు మాన్యువల్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ స్పష్టంచేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సమయంలో ఎదురయ్యే సందేహాలను పరిష్కరించాలని ఏదేని పరిష్కారానికి అవకాశం లభించని పక్షంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలను నిబంధనల ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.జనగణన చట్టం-1948 ప్రకారం సేకరించిన సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన వివరాలను అనధికార వ్యక్తులతో పంచుకోకూడదని, సమాచార గోప్యతకు సంబంధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. జిల్లాలో జనాభా లెక్కల సేకరణ విజయవంతంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, సీపీఓ కిష్టయ్య, ఆర్డిఓ హరికృష్ణ, మాస్టర్ ట్రైనర్లు, వివిధ శాఖల అధికారులు, సూపర్ వైజర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
24 శనివారం అక్టోబర్ 2026
7
www.prajaveekshanam.in

23వ వార్డులో హోరెత్తిన కూటమి ప్రచారం.. అభ్యర్థి కాసర్ల నాగమణి విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ!

-కాసర్ల నాగమణి ప్రజా సమస్యలపై పోరాడే కలుపుగోలు వ్యక్తి: టీడీపీ చైర్మన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్

-అభివృద్ధి చేసి చూపిస్తాం.. సైకిల్ గుర్తుకే మీ ఓటు వేయండి: ప్రజలకు పిలుపు

నందిగామ అక్టోబర్ 23(ప్రజా వీక్షణం):

నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఇందులో భాగంగా 23వ వార్డులో కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ ప్రచారం మూడో రోజుకు చేరుకుని అత్యంత జోరుగా సాగుతోంది. 23వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థిగా కాసర్ల నాగమణి (భర్త: కాసర్ల లక్ష్మీనారాయణ) ను అధిష్టానం ప్రకటించడంతో, మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్ నాయకత్వంలో ప్రచారం హోరెత్తింది. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడంతో వార్డు వీధులన్నీ పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.నాయకులు వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ, ప్రజలను నేరుగా కలుసుకుని పార్టీ కరపత్రాలను (పాంప్లెట్స్) అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు.అభివృద్ధి బాధ్యత మాది: శాఖమూరి వంశీధర్ఈ సందర్భంలో



మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి శాఖమూరి వంశీధర్ మాట్లాడుతూ “23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాసర్ల నాగమణి నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యలపై పోరాడే మంచి మనసున్న వ్యక్తి. కౌన్సిలర్‌గా ఆమె, చైర్మన్‌గా నేను పోటీ చేస్తున్నాం. మీ అమూల్యమైన ఓటును ‘సైకిల్’ గుర్తుపై వేసి మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే, నందిగామను మరియు ఈ వార్డును ఊహించని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తాం” అని ప్రజలకు హామీ ఇచ్చారు.
ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నందిగామలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఓటర్లకు వివరించారు. రాబోయే రోజుల్లో వార్డులో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రచార ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.
సందర్భం: నందిగామ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 23వ వార్డులో కూటమి (టీడీపీ–జనసేన–బీజేపీ) మూడో రోజు ప్రచారాన్ని ఘనంగా నిర్వహించింది.అభ్యర్థులు: 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కాసర్ల నాగమణి మరియు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా శాఖమూరి వంశీధర్ పోటీ చేస్తున్నారుప్రచార తీరు: నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని పాంప్లెట్లు పంచుతూ ప్రచారం చేశారు.ప్రధాన హామీలు: నాగమణి ప్రజా సమస్యలపై స్పందించే వ్యక్తి అని, తమను గెలిపిస్తే 23వ వార్డులోని సమస్యలన్నింటినీ పరిష్కరించి, నందిగామను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేస్తామని శాఖమూరి వంశీధర్ ప్రజలకు హామీ ఇచ్చారు.

బాపట్ల ఎంపీటీసీ బరిలోకి 82 మంది..

మూడు రోజుల్లో నామినేషన్ల వెల్లువ.. 15 స్థానాలకు పోటాపోటీ

బాపట్ల : అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

బాపట్ల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి నెలకొంది. మండలంలోని 15 ఎంపీటీసీ స్థానాల కోసం మూడు రోజుల్లో 82 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో రాజకీయ వేడి పెరిగింది. చివరి రోజైన శుక్రవారం 26 మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. వీరిలో వైఎస్సార్‌సీపీ నుంచి 18 మంది, తెలుగుదేశం పార్టీ నుంచి ఐదుగురు, జనసేన, బీఎస్పీ పార్టీల నుంచి ఒక్కొక్కరు, స్వతంత్ర అభ్యర్థిగా మరొకరు నామినేషన్ వేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి సిద్ధం కావడంతో ఎంపీటీసీ స్థానాలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.



ముగిసిన ఎంపీటీసీ నామినేషన్ల ఘట్టం

-తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 214 నామినేషన్లు

-తాడేపల్లిగూడెంలో 122.. పెంటపాడులో 92 దాఖలు

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ముగిసింది. మూడు రోజుల క్రితం ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియతో పార్టీలకు చెందిన అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కలిసి రావటంతో మండల పరిషత్ కార్యాలయాలు కిటకిటలాడాయి. నియోజకవర్గంలోని తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల్లోని మొత్తం 41 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మొత్తం 214 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో తాడేపల్లిగూడెం మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు 122, పెంటపాడు మండలంలోని 19 ఎంపీటీసీ స్థానాలకు 92 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి.తాడేపల్లి గూడెంలో 122 నామినేషన్లు తాడే పల్లిగూడెం మండలంలోని 22 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మూడు రోజుల వ్యవధిలో 122 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బీసీ సంక్షేమ అధికారి సూరిబాబు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. పార్టీల వారీగా వైఎస్సార్‌సీపీ నుంచి 46, తెలుగుదేశం పార్టీ నుంచి 37, జనసేన నుంచి 27, బీజేపీ నుంచి ఒకరు, స్వతంత్ర అభ్యర్థులుగా తొమ్మిది మంది నామినేషన్లు దాఖలు చేశారని వివరించారు. తాడేపల్లిగూడెం మండలంలోని పెదతాడేపల్లి ఎంపీటీసీ స్థానం 1 నుంచి అత్యధికంగా 17 నామినేషన్లు, అత్యల్పంగా కడియద్ద, అప్పారావుపేట, చిన తాడేపల్లి, నందమూరు, కొత్తూరు ఎంపీటీసీ స్థానాలకు 4 చొప్పున నామినేషన్లు నమోదయ్యాయని తెలిపారు. ఎంపీటీసీ స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్లను ప్రస్తావిస్తూ మహిళలకు 11, జనరల్‌కు 11 చొప్పున కేటాయించామని తెలిపారు. వీటిలోఎస్సీ మహిళలకు రెండు, ఎస్సీ జనరల్‌కు మూడు, బీసీ మహిళలకు మూడు, బీసీ జనరల్‌కు ఆరు, రిజర్వు కానివి 6, మహిళలకు ఆరు చొప్పున
ఎంపీటీసీ స్థానాలు కేటాయించారని చెప్పారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఈ నెల 27న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన తరువాత అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.చంద్రశేఖరం పాల్గొన్నారు. పెంటపాడులో 92 నామినేషన్లు పెంటపాడు మండలంలోని 19 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మూడు రోజుల వ్యవధిలో మొత్తం 92 నామినేషన్లు దాఖలయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రభాకర్ తెలిపారు. వీటిలో వైఎస్సార్‌సీపీ నుంచి 40, జనసేన నుంచి 27, తెలుగుదేశం పార్టీ నుంచి 16, బీజేపీ నుంచి ఐదు, సీపీఎం నుంచి రెండు, స్వతంత్ర అభ్యర్థులుగా ఇద్దరు




చొప్పున నామినేషన్లు దాఖలుచేశారని తెలిపారు. మొత్తంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ఘట్టం ముగియడంతో తదుపరి దశ అయిన పరిశీలనపై అభ్యర్థులు దృష్టి సారించారు. ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం ఏ పార్టీ నుంచి ఎవరు బరిలో ఉన్నారనే విషయాలపై స్పష్టత రానుంది. అప్పటివరకూ వేసిచూడాల్సిందే.

ప్రజా సమస్యల పరిష్కారానికి వైఎస్సార్‌సీపీ కృషి చేస్తుంది

వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు అన్నారు. తాడేపల్లిగూడెం మండలంలోని చిన తాడేపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా కాసాని లలిత శారదా భ్రమరాంబ నామినేషన్ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే నాయకులను ప్రజలు ఆదరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ పనిచేస్తోందని చెప్పారు. పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య

(ప్రజా వీక్షణం),మంచిర్యాల:

జిల్లాలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండలంలోని భీమారం భూరుగుపల్లి గ్రామ పంచాయతీల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యా కార్యక్రమాలు పారిశుధ్య నిర్వహణ వర్షపు నీటి సంరక్షణ పనులు పలు ప్రభుత్వ పాఠశాలలు భవిత కేంద్రం పంట కుంటలు వర్షపు నీటి సంరక్షణ నిర్మాణ పనులు గ్రామ పంచాయతీ రికార్డులు ఇంకుడు గుంతలు సమీకృత ఎస్.సి., బి.సి. వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు అభ్యాసనంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. భవిత కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులకు అందుతున్న సేవలు సదుపాయాలను పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. భీమారం గ్రామంలో చేపట్టిన పంట కుంట పనులను పరిశీలించి వ్యవసాయ అవసరాలకు వర్షపు నీటిని నిల్వ చేసుకునేలా పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలనిజనీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వర్షపు



నీటిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. భూరుగుపల్లి గ్రామ పంచాయతీలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణ పనులను ప్రారంభించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకోవడం ఎంతో అవసరమని, నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా నాణ్యతతో చేపట్టి నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూరుగుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను సక్రమంగా ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పనుల పురోగతి, రికార్డుల నిర్వహణలో పూర్తి జవాబుదా రీతనంతో పని చేయాలని తెలిపారు గ్రామంలోని ఇంకుడు గుంతలను పరిశీలించి నిర్వహణ తీరును సమీక్షించారు. గ్రామాలలో మురుగునీటి నిర్వహణ సక్రమంగా ఉండేలా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని సమీకృత ఎస్.సి. బి.సి. వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న వసతి భోజనం త్రాగునీరు పరిశుభ్రత తదితర సౌకర్యాలను పరిశీలిం చారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు వసతి గృహంలో పారిశుధ్యం మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీణ మండల విద్యాధికారి శ్రీనివాస్ మండల పంచాయతీ అధికారి సతీష్, ఏపీఓ, సంబంధిత గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ బరిలో గుంటి జ్యోతి.. వైసీపీ తరఫున నామినేషన్ దాఖలు.

నందిగామ మండల రాజకీయాల్లో ఎంపీటీసీ ఎన్నికల సందడి.

నందిగామ,అక్టోబర్ 23.(ప్రజా వీక్షణం)

నందిగామ మండలం మాగల్లు గ్రామ ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గుంటి జ్యోతి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేసి ఎన్నికల బరిలో నిలిచారు.ఈ సందర్భంగా గుంటి జ్యోతి మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో భారీ మెజారిటీ సాధిస్తాననే ధీమా వ్యక్తం చేశారు.మాగల్లు ఎంపీటీసీ స్థానంలో గుంటి జ్యోతి నామినేషన్‌తో ఎన్నికల ప్రక్రియలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. గ్రామ ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలే ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశాలుగా మారనున్నాయి.



GENERAL NEWS

24 శనివారం అక్టోబర్ 2026

8

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

13వ వార్డులో ఘనంగా టీడీపీ కార్యాలయం ప్రారంభం

- పూల వర్షంలో సౌమ్యమ్మకు, వంశీధర్ కు ఘన స్వాగతం పలికిన వరలక్ష్మి

నందిగామ. అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీ 13వ వార్డు తెలుగుదేశం పార్టీ కూటమి కౌన్సిలర్ అభ్యర్థి కొప్పాకుల వరలక్ష్మి (ఔరా శ్రీనివాసరావు) ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.కార్యాలయ ప్రారంభానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యమ్మ , మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి శ్రీ శాఖమూరి వంశీధర్ కి 13వ వార్డు అభ్యర్థి వరలక్ష్మి ఘన స్వాగతం పలికారు.పూల వర్షం మధ్య, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని సౌమ్యమ్మ , వంశీధర్ , వరలక్ష్మి కలిసి ప్రారంభించారు. పసుపు జెండాలు, కూటమి కండువాలతో కార్యాలయం సందడిగా మారింది.ఈ సందర్భంగా సౌమ్యమ్మ మాట్లాడుతూ, 13వ వార్డులో వరలక్ష్మి ని, చైర్మన్ గా వంశీధర్ ని గెలిపిస్తే వార్డు అభివృద్ధితో పాటు నందిగామ మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.



14వ వార్డులో కూటమి కార్యాలయం ఓపెన్ చేసిన ప్రభుత్వ విప్ సౌమ్యమ్మ, చైర్మన్ అభ్యర్థి వంశీధర్

నందిగామ: అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

నందిగామ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 14వ వార్డు తెలుగుదేశం పార్టీ కూటమి కౌన్సిలర్ అభ్యర్థి మేడ విజయ (ఔరా విజయరామన్) ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ తంగిరాల సౌమ్య నందిగామ మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి శ్రీ శాఖమూరి వంశీధర్ విచ్చేశారు.కార్యాలయానికి విచ్చేసిన సౌమ్య గారికి, వంశీధర్ గారికి లి14వ వార్డు అభ్యర్థి మేడ విజయ పూలదండలతో ఘన సన్మానం చేసి స్వాగతం పలికారు.అనంతరం కార్యాలయాన్ని ఎమ్మెల్యే సౌమ్య , చైర్మన్ అభ్యర్థి వంశీధర్ గారు కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా.చైర్మన్ అభ్యర్థి వంశీధర్ మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చాక నందిగామలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, 14వ వార్డులో విజయ గారిని గెలిపిస్తే వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ విప్ సౌమ్య మాట్లాడుతూ, చైర్మన్ గా వంశీధర్ గారిని, 14వ వార్డులో విజయమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



నందిగామ మండల్గొజ కూటమి అభ్యర్థిగా వేల్పుల అమృతమ్మ నామినేషన్ దాఖలు

నందిగామ. అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

నందిగామ మండల.జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా పల్లగిరి గ్రామానికి చెందిన వేల్పుల అమృతమ్మ నామినేషన్ దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారి శ్రీమతి పి. సుశీల కి నామినేషన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట భర్త, మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ వేల్పుల బిక్షాలు ,నందిగామ మండల టీడీపీ అధ్యక్షులు శ్రీ వీరంకి వీరస్వామి కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,పల్లగిరి గ్రామ అభివృద్ధితో పాటు మండలంలోని అన్ని గ్రామాల సమస్యల పరిష్కారానికి వేల్పుల అమృతమ్మ కృషి చేస్తారని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సహకారంతో ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.



ములకలపల్లిలో ఎస్బీఐ అధికారుల నిరంకుశ వైఖరి





- నిలిచిపోయిన పంచాయతీ అకౌంట్లు!
- స్కానర్ పేరుతో సర్పంచ్‌లకు చుక్కలు చూపిస్తున్న ఎస్బీఐ సిబ్బంది
-ప్రజాప్రతినిధులకే దిక్కులేని దుస్థితి.. వృద్ధులు, విద్యార్థుల నరకయాతన
-సమయం ముగిస్తున్నా పట్టించుకోని వైనంపై మండిపడుతున్న స్థానికులు

ములకలపల్లి, అక్టోబర్ 23:(ప్రజా వీక్షణం)

తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) అధికారుల నిర్లక్ష్యం తారాస్థాయికి చేరింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీల అభివృద్ధికి అత్యంత కీలకమైన 16వ ఆర్థిక సంఘం నిధుల ఖాతాల ఓపెనింగ్‌లో బ్యాంక్ సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తూ ప్రజాప్రతినిధులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. చివరికి ఎన్నుకోబడిన సర్పంచ్‌లకే బ్యాంక్ లో కనీస మర్యాద దక్కకపోవడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 16వ ఆర్థిక సంఘం నిధుల కోసం ప్రతి గ్రామ పంచాయతీ తప్పనిసరిగా ఎస్బీఐలో కొత్త ఖాతా తెరవాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు బ్యాంక్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే, గత కొన్ని రోజులుగా "బ్యాంకులో స్కానర్ లేదు" అనే సాకుతో బ్యాంక్ మేనేజర్, సిబ్బంది అకౌంట్లు ఓపెన్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు. డెడ్‌లైన్ దగ్గరపడుతున్నా దరఖాస్తులను స్వీకరించకుండా, సర్పంచ్‌లకే ఆ అకౌంట్ ఓపెనింగ్ ఫారాలు ఇంటికి తీసుకెళ్లమని చెప్పడం సిబ్బంది బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని ప్రజాప్రతినిధులు మండిపడుతున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.కేవలం సర్పంచ్‌లకే కాకుండా ములకలపల్లి ఎస్బీఐకి వచ్చే సామాన్య ప్రజలకు కూడా లో కనీస మర్యాద తీవ్ర అగౌరవం ఎదురవుతోంది. నెలవారీ పింఛన్లు తీసుకోవడానికి వచ్చే వృద్ధులను ఎవరూ పట్టించుకోవడం లేదు. అలాగే స్కాలర్‌షిప్‌ల కోసం అకౌంట్లు ఓపెన్ చేయడానికి వస్తున్న విద్యార్థులను "స్కానర్ లేదు, రేపు రండి" అంటూ బయటకు పంపుతున్నారు. ఏదైనా ఆన్‌లైన్ లావాదేవీల గురించి అడిగినా సరైన సమాధానం చెప్పడం లేదని, రకరకాల కాగితాలు తెమ్మని వేధిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్యాంక్ మేనేజర్ దారి, సిబ్బంది దారి వేరన్నట్టుగా వ్యవహరిస్తూ కస్టమర్లను లెక్కచేయకుండా మండల ప్రజలను నానా అవస్థలకు గురిచేస్తున్నారు. 16వ ఆర్థిక సంఘం నిధుల ఖాతాలు తెరిచే గడువు ముగిస్తున్నా, ఎస్బీఐ అధికారుల వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని, ములకలపల్లి ఎస్బీఐ మేనేజర్, సిబ్బంది తీరుపై తగిన చర్యలు తీసుకొని పంచాయతీ ఖాతాలు సులభంగా ఓపెన్ అయ్యేలా చూడాలని సర్పంచ్‌లు, మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

పరిశ్రమల భద్రతపైలి ప్రభుత్వ నిర్లక్ష్యమెందుకు?







- గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని
- సరాక ' పరిశ్రమ గ్యాస్ లీకేజీతో ఇద్దరు మృతి..
- సరిగ్గా భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలు..?
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి' అండతో ఒక్కో కుటుంబానికి రూ.70 లక్షల పరిహారం..
- సిగాచి ఘటన మరువకముందే సరాక పరిశ్రమలో ఇద్దరు కార్మికుల మృతి...
- భద్రత ప్రమాణాలపై ప్రతి పరిశ్రమలపై విచారణ జరపాలి.. జిఎంఆర్
- అంతక్రియలకు జిఎంఆర్" లక్ష రూపాయల సహాయం...

పటాన్ చేరు , అక్టోబర్ 23(ప్రజా వీక్షణం)

సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదం తాలూకు విషాదం మరువకముందే గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని సరాక' పరిశ్రమలో గ్యాస్ లీకేజీ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కార్మికుల ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన పరిశ్రమల యాజమాన్యాలు పర్యవేక్షించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సరాక పరిశ్రమ గ్యాస్ లీకేజీ ఘటనలో మృతి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు యాజమాన్యంతో చర్చించి 70 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు అంత్యక్రియల కోసం లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఘటనలో గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత యాజమాన్యాన్ని ఆదేశించారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి వెళ్లిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. పరిశ్రమ యాజమాన్యంతో పాటు వివిధ శాఖల అధికారులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. ఘటన పైన పూర్తి స్థాయి విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్థానిక శాసనసభ్యుడిగా కుటుంబాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..పారిశ్రామిక అభివృద్ధికి పటాన్చెరు ప్రాంతం కీలక కేంద్రంగా ఎదుగుతున్నప్పటికీ.. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. పరిశ్రమల అభివృద్ధి అంటే కేవలం ఉత్పత్తి, లాభాల పెరుగుదల మాత్రమే కాదని.. అక్కడ పనిచేసే ప్రతి కార్మికుడి ప్రాణానికి భరోసా కల్పించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు.పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు సక్రమంగా అమలవుతున్నాయా? ప్రమాదాలను ముందుగానే గుర్తించే వ్యవస్థలు పనిచేస్తున్నాయా? గ్యాస్ లీకేజీలను నివారించే రక్షణ చర్యలు తీసుకుంటున్నారా? అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే ఏర్పాట్లు ఉన్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలి.సరాక పరిశ్రమలో గ్యాస్ లీకేజీకి దారితీసిన కారణాలను వెలికితీయాలని, ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. భద్రతా లోపాలు ఏమైనా ఉన్నట్లయితే వాటిని గుర్తించి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. పారిశ్రామిక ప్రాంతాల్లోని అన్ని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.సిగాచి ఘటన నుంచి తగిన గుణపాఠాలు నేర్చుకుని కార్మికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, వరుస పారిశ్రామిక ప్రమాదాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని విమర్శించారు.కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటామని ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు, బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు. కార్మికుల భద్రత విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

24 శనివారం అక్టోబర్ 2026

www.prajaveekshanam.in

ప్రకాశ్ నగర్‌లో డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం





- ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి -- అధికారులకు ఆదేశాలు

బోయిన్ పల్లి: అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్ పరిధిలోని ప్రకాశ్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్సీబీసీ కమిటీ హాల్ వద్ద నెలకొన్న డ్రైనేజీ సమస్యను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు, రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికీ అధికారులు సమస్యలను పట్టించుకోకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత

- ప్రజల ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలి.. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బేగంపేట డివిజన్ పరిధిలోని ప్రకాశ్ నగర్‌లో శుక్రవారం ఆయన పర్యటించి, స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీబీసీ కమిటీ హాల్ వద్ద డ్రైనేజీ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మురుగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రకాశ్ నగర్‌లో రహదారుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయవద్దని అధికారులకు సూచించారు.

- ప్రజా సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం తగదు.....

ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలని, సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించడమే అధికారుల ప్రధాన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలని, సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో అభివృద్ధికి ప్రాధాన్యం.. ప్రస్తుత పరిస్థితులపై విమర్శలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇచ్చి, సమస్యల పరిష్కారానికి కృషి చేశామని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఎదురవుతున్న పరిస్థితులపై ఆయన విమర్శలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం ఉండకూడదని, పాలకులు మారినా ప్రజలకు అందాల్సిన సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రకాశ్ నగర్‌లో నెలకొన్న డ్రైనేజీ, రహదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

- నిజమైన పేదలకు న్యాయం చేయాలి.. పారదర్శకంగా లాటరీ నిర్వహించాలి

- గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి

బోయిన్ పల్లి: అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

హైదరాబాద్ మహానగర పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో చోటుచేసుకుంటున్న అవకతవకలను అరికట్టి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపు ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని కోరుతూ గురువారం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కైతలాపూర్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు వ్యవహారంపై ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిజమైన పేదలకు ఇళ్లు దక్కేలా పారదర్శకమైన విధానాన్ని అనుసరించాల్సి ఉండగా, మంత్రులు, అధికారుల సిఫారసుల ఆధారంగా, లాటరీ ప్రక్రియను పాటించకుండా ఇష్టానుసారంగా ఇళ్లను కేటాయిస్తున్నారనే ఆరోపణలను ఆధారాలతో సహా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అదేవిధంగా, అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రభావానికి, ఇందిరమ్మ కమిటీల నిర్ణయాలకు వదిలివేయడం వల్ల నిజమైన పేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ జోక్యానికి తావులేకుండా, అర్హతల ఆధారంగానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని స్పష్టం చేశారు.

- అర్హులైన పేదలకే ఇళ్లు దక్కాలి....

ఏళ్ల తరబడి సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో అక్రమాలకు తావుండకూడదని శాసనసభ్యులు పేర్కొన్నారు. అర్హులైన వారికి దక్కాల్సిన ఇళ్లను అనర్హులకు లేదా అక్రమ మార్గాల్లో ఇతరులకు కేటాయిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఇళ్ల కేటాయింపులో అనుసరిస్తున్న విధానంపై సమగ్రంగా పరిశీలన జరిపి, అర్హులైన లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా రూపొందిం చాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా లాటరీ పద్ధతిలో ఇళ్లను కేటాయించాలని వారు కోరారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధి కారులు తక్షణమే స్పందించి, నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



శక్తి నగర్‌లో 15 ఏళ్ల రహదారి సమస్యకు తాత్కాలిక పరిష్కారం!





- వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవతో మట్టి రోడ్డు నిర్మాణం.. స్థానికులకు ఊరట

బోయిన్ పల్లి: అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

కూకట్‌పల్లి నియోజకవర్గం కైతలాపూర్ డివిజన్ పరిధిలోని శక్తి నగర్‌లో గత 15 ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఎట్టకేలకు తాత్కాలిక పరిష్కారం లభించింది. వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో రహదారి నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు చొరవ తీసుకోవడంతో మట్టి రోడ్డు నిర్మాణం పూర్తయింది. దీంతో ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజలకు కొంత ఉపశమనం లభించింది.

గత వారం స్థానిక డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు, రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి, తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు తనవంతు సహకారం అందించారు. ఈ క్రమంలో నిర్మాణ పనులు పూర్తికావడంతో నూతనంగా ఏర్పాటుచేసిన రహదారిని వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు.

- 15 ఏళ్ల నిరీక్షణకు తాత్కాలిక ఉపశమనం.....

శక్తి నగర్‌లోని వైట్ వాటర్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో సరైన రహదారి లేకపోవడంతో స్థానికులు చాలాకాలంగా రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగా తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మించడం ద్వారా ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించారు. రహదారి అందుబాటులోకి రావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి భవిష్యత్తులోనూ సహకరిస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నాయకులకు తమ మద్దతు ఉంటుందని స్థానికులు పేర్కొన్నారు.

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం:.....

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం అందరి బాధ్యత అని అన్నారు. గత 15 ఏళ్లుగా రహదారి సౌకర్యం లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా తాత్కాలికంగా మట్టి రోడ్డు నిర్మాణానికి సహకరించినట్లు తెలిపారు. ప్రజలకు కనీస రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టామని వివరించారు. శక్తి నగర్ కాలనీ అభివృద్ధికి అవసరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ స్పందిస్తామని ఆయన స్పష్టం చేశారు. రహదారి నిర్మాణానికి కృషి చేసిన డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఇతర నాయకులను అభినందించారు. రాబోయే రోజుల్లో కూకట్‌పల్లి లో భారతీయ జనతా పార్టీ పతాకాన్ని ఎగురవేస్తామని ఆయన పేర్కొన్నారు. పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు విజయ భవాని, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య, ఇతర వెనుకబడిన తరగతుల విభాగం జిల్లా అధికార ప్రతినిధి కోడిచెర్ల వినోద్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తూము శైలేష్, ఐలయ్య, జీవన్, శేఖర్ గుప్తా, పిట్ల మనోహర్, ఈ. సాయి, స్థానిక డివిజన్ నాయకులు రాజేందర్ గౌడ్ (బబ్లు), మనోజ్, శ్రీనివాస్ చారి, కృష్ణ యాదవ్, చక్రవర్తి, వంశీ నేతతో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

కొమురం భీమ్ 86వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, అక్టోబర్, 23, (ప్రజా వీక్షణం)

ఆదివాసీ పోరాటయోధుడు కొమురం భీమ్ 86వ వర్ధంతిని ఈ నెల 26న ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.శుక్రవారం జోడేఘాట్ లోని కొమురం భీమ్ మ్యూజియం సమావేశ మందిరంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఐటీడీఏ పీఓ మంద మకరందుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే భక్తులు, ఆదివాసీ ప్రజలు, సందర్శకులకు తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, భద్రత, పార్కింగ్, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.కొమురం భీమ్ త్యాగం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని, ఆదివాసీ సంస్కృతిని పరిరక్షిస్తూ ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని పేర్కొన్నారు.



భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్,అక్టోబర్, 23, (ప్రజా వీక్షణం)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.శుక్రవారం కెరమెరి మండలం నాగపూర్ గ్రామంలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు ముందుగా సమాచారం అందించి, టామ్ టామ్ ద్వారా తెలియజేసి ప్రతి రైతు రీ సర్వేలో హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.రీ సర్వే ద్వారా భవిష్యత్తులో గెట్టు పంచాయితీలు, భూ సమస్యలు ఉండవని, మండలానికి 2 బృందాలను ఏర్పాటు చేసి రోవర్ల ద్వారా ఖచ్చితమైన సర్వే చేపడుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రావణ్, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

GENERAL NEWS
24 శనివారం అక్టోబర్ 2026
www.prajaveekshanam.in
ప్రజావీక్షణం
దినపత్రిక

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తక్షణ మరమ్మతులు చేపట్టాలి

పీఎం రహవీర్, హిట్ అండ్ రన్, నగదు రహిత వైద్యంపై విస్తృత అవగాహన

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్: అక్టోబర్ 23 (ప్రజా వీక్షణం)

రోడ్డు ప్రమాదాలు ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతున్నాయని, విలువైన ప్రాణాలను కాపాడేందుకు రహదారి భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రమాదాల నివారణకు రహదారులపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తూ, ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి అవసరమైన మరమ్మతులు, భద్రతా చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. వాహనదారులు సైతం నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని హితవు పలికారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్వో స్వామి, రహదారులు--భవనాలు, రవాణా, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య, మున్సిపల్, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాదకర ప్రాంతాలు, రహదారుల పరిస్థితి, మరమ్మతుల అవసరం, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సేవలపై సమావేశంలో సమీక్షించారు.

రహదారులపై నిరంతర పర్యవేక్షణ

ప్రధాన రహదారులపై అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటికి గల కారణాలను విశ్లేషించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రహదారులపై గుంతలు, దెబ్బతిన్న ప్రాంతాలను గుర్తించి సీసీ ప్యాచ్ వర్కులు, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్ల పనులను వేగవంతం చేయడంతో పాటు రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలన్నారు.

నగరంలో సమస్యలకు తక్షణ పరిష్కారం

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిళ్ల వారీగా తనిఖీలు నిర్వహించి ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. రహదారులపై గుంతలు, పైపులైన్ల లీకేజీల వల్ల ఏర్పడుతున్న సమస్యలను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ జంక్షన్ నుంచి పద్మానగర్ కూడలి వరకు అవసరమైన రహదారి మరమ్మతులు చేపట్టి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల వల్ల ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్వహణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,



ప్రమాదాల నివారణలో సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ప్రమాద బాధితులకు సత్వర వైద్యం

రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు సకాలంలో వైద్యసేవలు అందించడం ప్రాణాలను కాపాడటంలో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారులపై ప్రమాద బాధితులకు అందిస్తున్న వైద్యసేవలు, అంబులెన్స్‌ల లభ్యత, అత్యవసర సహాయం కోసం ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులను త్వరగా ఆసుపత్రులకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని సూచించారు.

పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

రోడ్డు ప్రమాద బాధితులకు అందుబాటులో ఉన్న పీఎం రహవీర్ పథకం, హిట్ అండ్ రన్ పరిహార నిబంధనలు, నగదు రహిత వైద్య చికిత్సపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు అందుబాటులో ఉన్న సహాయంపై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఉండాలన్నారు. పీఎం రహవీర్ పథకం కింద జిల్లాలోని 40 ప్రైవేటు ఆసుపత్రుల్లో రోడ్డు ప్రమాద బాధితులకు వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. త్వరలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అవసరమైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాల నియంత్రణ

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలు, ఈ-చలాన్లు, హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనం నడిపేటప్పుడు పూర్తి దృష్టిని డ్రైవింగ్‌పైనే కేంద్రీకరించాలని సూచించారు.అధికారుల చర్యలకు ప్రజల సహకారం తోడైతే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సమావేశంలో స్పష్టం చేశారు. రహదారులపై లోపాలను సకాలంలో సరిచేయడం, ప్రమాదకర ప్రాంతాల్లో తగిన భద్రతా ఏర్పాట్లు చేయడం, ప్రమాద బాధితులకు వేగంగా వైద్యం అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు

(ప్రజా వీక్షణం), గోదావరిఖని :

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యం,సామాజిక బాధ్యత,ప్రజాసేవ పట్ల నిబద్ధతను పెంపొందించడంతో పాటు ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన కల్పించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశం.పోటీలను రెండు విభాగాలుగా నిర్వహించారు.పీసీ నుంచి ఏఎస్ఐ హోదా వరకు (సివిల్,ఏఆర్) సిబ్బందికి ఈ క్రింది అంశాలను కేటాయించారు: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుంచి ఎలాంటి సేవలను ఆశిస్తారు?. పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర ఏమిటి? సోషల్ మీడియాకు బానిస కాకుండా వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా?అదేవిధంగా,ఎస్ఐ/ఆర్ఎస్ఐ మరియు ఆపై హోదాల అధికారులకు ఈ క్రింది అంశాలను కేటాయించారు:పౌరుల నుంచి గౌరవం, ఆదరణ, సద్భావన పొందేందుకు పోలీసులు ఎలాంటి కృషి చేయాలి క్షేత్రస్థాయిలో పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎలా?పోటీల్లో పాల్గొన్న సిబ్బంది తమ వ్యాసాలను తెలుగు లేదా ఆంగ్ల భాషలో రాసే అవకాశం కల్పించారు.ఇలాంటి కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో ప్రజానుకూల దృక్పథం, జవాబుదారీతనం, వృత్తిపరమైన నిబద్ధతను పెంపొందించడంతో పాటు, పోలీసు విధులు, ప్రజల పట్ల బాధ్యతలు, సమర్థవంతమైన పోలీసింగ్‌పై మరింత అవగాహన కల్పించేందుకు దోహదపడతాయని అధికారులు



కొమురం భీమ్ 86వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్, అక్టోబర్, 23.(ప్రజా వీక్షణం)

ఆదివాసీ పోరాటయోధుడు కొమురం భీమ్ 86వ వర్ధంతిని ఈ నెల 26న ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.శుక్రవారం జోడేఘాట్ లోని కొమురం భీమ్ మ్యూజియం సమావేశ మందిరంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఐటీడీఏ పీఓ మంద మకరందుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి వచ్చే భక్తులు, ఆదివాసీ ప్రజలు, సందర్శకులకు తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, భద్రత, పార్కింగ్, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.కొమురం భీమ్ త్యాగం, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని, ఆదివాసీ సంస్కృతిని పరిరక్షిస్తూ ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలని పేర్కొన్నారు.



రాష్ట్రస్థాయి శిక్షణకు చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఎంపిక

కస్తూరి ఎంపికపై కాంగ్రెస్ నాయకులు ప్రణవ్ బాబు, హుజూరాబాద్ డివిజన్ నాయకుల హర్షం

హుజూరాబాద్ రూరల్/అక్టోబర్ 23(ప్రజా వీక్షణం)

తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఎంపిక చేసిన 100 మంది సర్పంచ్‌లకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పరిపాలనా విధానాలు, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై సర్పంచ్‌లకు అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురు సర్పంచ్‌లను ఎంపిక చేయగా, హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఈ అవకాశం దక్కించుకున్నారు. ఉన్నత విద్యావంతురాలిగా, గ్రామాభివృద్ధి పట్ల ఆసక్తి కలిగిన చురుకైన సర్పంచ్‌గా గుర్తింపు పొందిన కస్తూరి రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న కస్తూరికి ఈ ఎంపిక మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈ శిక్షణ ద్వారా కొత్త విషయాలను నేర్చుకుని, వాటిని చెల్పూర్ గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రణవ్ బాబు, హుజూరాబాద్ డివిజన్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మరింత చురుకుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపిక



కావడం చెల్పూర్ గ్రామానికి, కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా పొందిన అనుభవం, అవగాహన గ్రామ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు - ఆదివారం 20 కి.మీ సైకిల్ ర్యాలీ.

పోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలంలి

కరీంనగర్ అక్టోబర్ 23(ప్రజా వీక్షణం)

పోలీస్ కమీషనరేట్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అక్టోబర్ 25వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబోయే సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్ మరియు రూట్ మ్యాప్‌లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఆదివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుండి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం కోరారు.



భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ హరిత

ఆసిఫాబాద్,అక్టోబర్, 23,(ప్రజా వీక్షణం)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.శుక్రవారం కెరమెరి మండలం నాగపూర్ గ్రామంలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు ముందుగా సమాచారం అందించి, టామ్ టామ్ ద్వారా తెలియజేసి ప్రతి రైతు రీ సర్వేలో హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.రీ సర్వే ద్వారా భవిష్యత్తులో గెట్టు పంచాయితీలు, భూ సమస్యలు ఉండవని, మండలానికి 2 బృందాలను ఏర్పాటు చేసి రోవర్ల ద్వారా ఖచ్చితమైన సర్వే చేపడుతున్నామని తెలిపారు.కార్యక్రమంలో సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రావణ్, మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

SPORTS/ BUSINESS

24 శనివారం అక్టోబర్ 2026

II

www.prajaveekshanam.in

ఆసియా పారా క్రీడల్లో భారత్ సరికొత్త చరిత్ర..

114 పతకాలతో రికార్డు!



ఆసియా పారా క్రీడల్లో భారత అథ్లెట్లు సరికొత్త చరిత్ర సృష్టించారు. జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగిన ఈ పోటీల్లో భారత్ మొత్తం 114 పతకాలు సాధించింది. ఇందులో 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్యాలు ఉన్నాయి. గత ఆసియా పారా క్రీడల్లో 108 పతకాలను సాధించగా.. ఈసారి ఆ రికార్డును అధిగమించి, భారత్ తన అత్యుత్తమ ప్రదర్శనను నమోదు చేయడం విశేషం. ఫలితంగా పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో నిలిచింది. అయితే, దక్షిణ కొరియా ప్రదర్శనను బట్టి తుది ర్యాంకులో మార్పు ఉండే అవకాశం ఉంది.పోటీల చివరి రోజున భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేశారు. పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ ఆంటిల్ 72.46 మీటర్ల దూరం విసిరి స్వర్ణం సాధించాడు. ఇదే విభాగంలో మహేంద్ర గుర్జర్ రజతం, సందీప్ సర్గర్ కాంస్యం గెలుచుకున్నారు. పురుషుల క్లబ్ త్రో ఎఫ్51 విభాగంలో ప్రణవ్ సూర్మా 32.87 మీటర్లతో ఆసియా పారా క్రీడల రికార్డు నెలకొల్పి స్వర్ణం సాధించాడు. ఈ పోటీల్లో అతడికి ఇది రెండో స్వర్ణం. ధరంబీర్ కాంస్య పతకంతో సత్తా చాటాడు.పురుషుల జావెలిన్ త్రో ఎఫ్40/ఎఫ్41 విభాగంలో నవదీప్ సింగ్ 42.55 మీటర్ల దూరం విసిరి కాంస్యం సాధించాడు. పురుషుల 100 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ 11.67 సెకన్లలో లక్ష్యాన్ని చేరి కాంస్య పతకం గెలుచుకున్నాడు. అంతకుముందు 400 మీటర్ల టీ44 విభాగంలో స్వర్ణం సాధించిన సందీప్.. ఈ పోటీల్లో రెండో పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు.బ్యాడ్మింటన్‌లోనూ మెరుపులు పారా బ్యాడ్మింటన్‌లో భారత క్రీడాకారులు కీలక విజయాలు అందించారు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్లో నితేశ్ కుమార్ 21-18, 21-16తో సహచరుడు ప్రమోద్ భగత్‌పై గెలిచి స్వర్ణం సాధించాడు. ఇదే పోటీలో ప్రమోద్‌కు రజతం దక్కింది. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4 విభాగంలో నవీన్ శివకుమార్ 21-9, 21-17తో ఇండోనేసియాకు చెందిన ఫెర్డీ సెటియావాన్‌ను ఓడించి స్వర్ణం గెలుచుకున్నాడు.మహిళల డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, మానసి జోషి జోడీ 21-16, 21-13తో చైనాకు చెందిన యాంగ్ క్విక్సియా, జియావో జుజియాన్ జంటను ఓడించి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3-ఎస్‌యూ5 ఫైనల్లో తులసిమతి మురుగేశన్, నితేశ్ కుమార్ జోడీ రజతంతో సరిపెట్టుకుంది.

షూటింగ్‌లో మోనా అగర్వాల్ స్వర్ణం

మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఎస్‌హెచ్1 విభాగంలో మోనా అగర్వాల్ ప్రపంచ రికార్డు ప్రదర్శనతో స్వర్ణ పతకం సాధించింది. 357.5 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన ఆమె.. ఈ క్రీడల్లో రెండో స్వర్ణాన్ని అందుకుంది. ఇదే పోటీలో అవనీ లేఖరా నాలుగో స్థానంలో నిలిచి పతకాన్ని చేజార్చుకుంది.పురుషుల 400 మీటర్ల టీ44 విభాగంలో సందీప్ కుమార్ 52.28 సెకన్లలో లక్ష్యాన్ని చేరి ప్రపంచ రికార్డుతో స్వర్ణం సాధించాడు. అజయ్ కుమార్ 53.61 సెకన్లతో కాంస్యం గెలుచుకున్నాడు. జావెలిన్ త్రో ఎఫ్37 విభాగంలో హనేయ్ 60.49 మీటర్ల దూరం విసిరి ప్రపంచ రికార్డుతో పసిడి పతకం సాధించాడు.పురుషుల రికర్వ్ టీమ్ ఈవెంట్‌లో హర్విందర్ సింగ్, విజయ్ సుండి జోడీ చైనాను 5-1తో ఓడించి స్వర్ణం గెలుచుకుంది. మహిళల రికర్వ్ విభాగంలో భారత జోడీ రజతం సాధించింది. ఈసారి పారా అథ్లెటిక్స్‌లో భారత్ మొత్తం 65 పతకాలు సాధించడం విశేషం.



400మీటర్ల స్ప్రింట్‌లో వరల్డ్ రికార్డు.. సందీప్ కుమార్‌కు స్వర్ణ పతకం

-400మీటర్ల స్ప్రింట్‌లో వరల్డ్ రికార్డు..

-సందీప్ కుమార్‌కు స్వర్ణ పతకం

నగోయా: ఏషియన్ పారా గేమ్స్‌లో ఇండియా ఖాతాలో పతకాలు వచ్చి చేరుతున్నాయి. ఇవాళ గేమ్స్ 5వ రోజు స్ప్రింటర్ సందీప్ కుమార్(ఝఅఎవవజూ ఖబఒఖతీ).. స్వర్ణం గెలిచాడు. 400 మీటర్ల టీ44 ఈవెంట్‌లో గోల్డ్ మెడల్ కొట్టాడు. అతను లక్ష్యాన్ని 52.28 సెకన్లలో అందుకున్నాడు. సందీప్ తన పర్ఫార్మెన్స్‌తో ప్రపంచ రికార్డును క్రియేట్ చేశాడు. ఇవాళ జరిగిన ఫైనల్లో సౌదీ అరేబియాకు చెందిన నూర్ అల్సనా రెండో స్థానంలో నిలిచాడు. అయితే మరో భారత అథ్లెట్ అజయ్ కుమార్ కూడా ఇదే ఈవెంట్‌లో రాణించాడు. అతను లక్ష్యాన్ని 53.61 సెకన్లలో అందుకుని కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. అజయ్ కుమార్ కూడా ఏషియన్ గేమ్స్ రికార్డును స్థాపించాడు. 400 మీటర్ల స్ప్రింట్‌లో రెండు మెడల్స్ రావడంతో.. ప్రస్తుత పారా గేమ్స్‌లో భారత బృందం సాధించిన పతకాల సంఖ్య వంద దాటింది.

ఇషాన్ కిషన్‌కు గాయం.. రెండో టీ20 మ్యాచ్‌కు దూరం



ఇషాన్ కిషన్ గాయపడ్డాడు. అతని కుడి కాలి తొడకండరం పట్టేసింది. స్వల్ప స్థాయిలో అతను నొప్పితో బాధపడుతున్నాడు. దీంతో అతన్ని కివీస్‌తో జరిగే రెండో టీ20 మ్యాచ్‌కు దూరం పెట్టారు. బీసీసీఐ ఇవాళ ఇషాన్ కిషన్ గాయంపై అప్‌డేట్ ఇచ్చింది. తొలి టీ20 సమయంలో అతను గాయపడ్డాడు. అయితే అతని ఆరోగ్య పరిస్థితిపై బీసీసీఐ మెడికల్ టీమ్ ఫాలోఅవుతున్నది. ఫస్ట్ మ్యాచ్‌లో బ్యాటింగ్ సమయంలో ఇషాన్ కిషన్ బ్యాటింగ్ ఆర్డర్‌లో కూడా మార్పు చేశారు. తొలి వికెట్ పడిన తర్వాత తిలక్ వర్మ, శ్రేయాస్ అయ్యర్ ముందు వరసలో బ్యాటింగ్‌కు దిగారు. రెండో టీ20కి ఇషాన్‌ను తప్పించడంతో.. ఆ బ్యాటర్ స్థానంలో యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి ఛాన్స్ వచ్చే అవకాశం ఉన్నది. వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో వైభవ్ స్టాండ్స్‌కే పరిమితమైన విషయం తెలిసిందే.



జావెలిన్ త్రోలో వరల్డ్ రికార్డు బ్రేక్ చేసిన హనే

ఏషియన్ పారా గేమ్స్‌లో భారత అథ్లెట్ హనే కొత్త రికార్డు సృష్టించాడు. జావెలిన్ త్రో ఈవెంట్‌లో హనే రెండు ప్రపంచ రికార్డులను బ్రేక్ చేశాడు. మెన్స్ జావెలిన్ ఎఫ్37-38 ఈవెంట్‌లో జావెలిన్‌ను 60.49 మీటర్ల దూరం విసిరి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. హనే తన అయిదో ప్రయత్నంలో జావెలిన్‌ను 59.72 మీటర్ల దూరం విసిరి కొత్త ప్రపంచ రికార్డును క్రియేట్ చేశాడు. అయితే ఆ తర్వాత తన చివరి ప్రయత్నంలో మళ్లీ కొత్త రికార్డు బ్రేక్ చేయడం గమనార్హం. తన అద్భుతమైన త్రోతో అతను స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. మరో వైపు పారా గేమ్స్‌లో భారత్ సాధించిన పతకాల

షఫాలీ విధ్వంసం.. రావల్ శతకం.. జింబాబ్వేపై భారత్ ఘన విజయం!

జింబాబ్వేతో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు బోణీ కొట్టింది. వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో ప్రతికా రావల్ అజేయ శతకంతో చెలరేగగా.. షఫాలీ వర్మ విధ్వంసకర బ్యాటింగ్‌తో అదరగొట్టింది. దీంతో తొలి వన్డేలో భారత్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత జింబాబ్వే 49.5 ఓవర్లలో 197 పరుగులకు ఆలౌట్ కాగా.. లక్ష్యాన్ని భారత్ 26.2 ఓవర్లలోనే ఛేదించింది. మూడు వన్డేల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.శ్రీ చరణి దెబ్బకు కుప్పకూలిన జింబాబ్వేటాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే భారత బౌలర్ల ధాటికి పరుగులు చేయడానికి ఇబ్బందిపడింది. 49.5 ఓవర్లలో కేవలం 197 పరుగులకు ఆలౌటైంది. ఎన్.శ్రీ చరణి అద్భుతంగా బౌలింగ్ చేసి 10 ఓవర్లలో మూడు మెయిడెన్లతో 23 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టింది. వన్డేల్లో ఆమెకిదే అత్యుత్తమ ప్రదర్శన కావడం గమనార్హం.క్రాంతి గౌడ్ మూడు వికెట్లు తీయగా.. దీప్తి శర్మ రెండు వికెట్లతో సత్తా చాటింది. షఫాలీ వర్మ ఒక వికెట్ పడగొట్టింది. దీంతో జింబాబ్వే 70 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో 17 ఏళ్ల బెలవ్డ్ బిజా పట్టుదలగా ఆడింది. 92 బంతుల్లో ఐదు ఫోర్లతో 62 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించింది. మిచెల్ మవుంగా 23 బంతుల్లో 29 పరుగులు చేసింది.రావల్ శతకం.. షఫాలీ సిక్సర్ల వర్షం198 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు ప్రతికా రావల్, స్మృతి మంధాన శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్ కోల్పోయేసరికి 94 పరుగులు జోడించారు. మంధాన 34 బంతుల్లో 32 పరుగులు చేసి ఔటైంది.ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన షఫాలీ వర్మ.. రావల్తో కలిసి జింబాబ్వే బౌలర్లపై విరుచుకుపడింది. బౌండరీలు, సిక్సర్లతో స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. కేవలం 29 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకుంది. మొత్తంగా 33 బంతుల్లో నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో అజేయంగా 64 పరుగులు సాధించింది.మరోవైపు రావల్ సంయమనంతో ఆడుతూ అవసరమైన సమయంలో బౌండరీలు బాదింది. 96 బంతుల్లో 15 ఫోర్లతో అజేయంగా 100 పరుగులు చేసింది. వన్డేల్లో ఆమెకిది మూడో శతకం. గాయం నుంచి తిరిగొచ్చిన తర్వాత ఈ సెంచరీ సాధించడం ఆమెకు ప్రత్యేకంగా నిలిచింది.22.5 ఓవర్లు మిగిలుండగానే..రావల్, షఫాలీ రెండో వికెట్‌కు అజేయంగా 106 పరుగులు జోడించారు. రావల్ వరుసగా రెండు ఫోర్లు బాది శతకం పూర్తి చేసుకోగా.. ఆ తర్వాత షఫాలీ విన్నింగ్ బౌండరీతో మ్యాచ్‌ను ముగించింది. భారత్ 26.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. మరో 22.5 ఓవర్లు మిగిలుండగానే తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది.



ప్రజావీక్షణం దినపత్రిక

లార్ 2' సినిమా కోసం ప్రభాస్, ప్రశాంత్ నీల్ రీయూనియన్



డైనోమైట్ ద్వయం.. వైలెంట్ మ్యాన్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలిసి 'సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్'తో ఇండియన్ సినిమాలోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్లలో ఒకటిని అందించారు. ప్రముఖ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో పృథ్వీరాజ్ సుకుమారన్, శ్రుతి హాసన్, జగపతి బాబు, బాబీ సింహా, శ్రీయా రెడ్డి కీలక పాత్రల్లో నటించారు.ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ ఫ్రాంచైజీపై అంచనాలను మరింత పెంచుతూ 'సలార్ 2' సీక్వెల్‌ను ప్రకటించారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న 'డ్రాగన్' సినిమా పనులు పూర్తయిన తర్వాత దర్శకుడు ప్రశాంత్ నీల్ 'సలార్ 2' ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభించనున్నారు. మరోవైపు ప్రభాస్ తన బిజీ షెడ్యూల్‌లో వరుసగా పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో ముందుకు సాగుతున్నారు.భారీ స్థాయి యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించడంలో, స్టార్ హీరోలను పవర్‌ఫుల్ మాస్ అవతార్ లో చూపించడంలో ప్రశాంత్ నీల్ తన దైన దేశ వ్యాప్తం గా ప్రేక్షకులను ఆకట్టుకునే ఈ స్టయిల్ ఆయన సినిమాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. 'సలార్: పార్ట్ 1 ? సీజ్‌ఫైర్' సాధించిన అద్భుతమైన విజయంతో పాటు ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌పై ఉన్న క్రేజ్.. సీక్వెల్ పై అంచనాలను మరింత పెంచాయి. ఈ ఇద్దరి కలయికలో మరోసారి పవర్‌ఫుల్ యాక్షన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.'సలార్ 2'కు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలియజేయనున్నారు మేకర్స్.

వైభవంగా 'ఓస్కార్ మిస్సింగ్' చిత్ర ప్రారంభం



శ్రీమతి మాత రాజేశ్వరి సమర్పణలో భూమాత ఆర్ట్స్ బ్యానర్ట్ పై పసుపులేటి రాదా క్రిష్ణ, శివాని జంటగా చంద్రమౌళి పి.జి దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'ఓస్కార్ మిస్సింగ్'. పవన్ మాత, నితిన్ మాత నిర్మాతలుగా అత్యంత వైభవంగా ఈ చిత్రం పూజ కార్యక్రమాలతో ప్రారంభమైంది.ఓస్కార్ మిస్సింగ్ చిత్ర ప్రారంభం సందర్భంగా ఈ సినిమా మంచి కామిడీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకులను అలరిసుతందని, ఇందులో కొన్ని నిజ జీవిత పాత్రలు కూడా వంటాయని, ఈ సినిమా ఆద్యంతం హాస్యభరితంగా ప్రేక్షకులను కేవలం నవ్వించడమే ధ్యేయంగా రూపొందించినట్లు చిత్ర దర్శక నిర్మాతలు తెలిపారు.ఈ సినిమా రెండు షెడ్యూల్స్ లో పూర్తి చేసి డిసంబర్ చివరికి షూటింగ్ ముగించుకుని త్వరగా విడుదలకు చేస్తామని చిత్ర బృందం తెలిపారు. ఈ సినిమాలో అలీ,చిత్రం శ్రీను, బిత్తిరి సత్తి, జబర్దస్త్ ఫణి, రాము, దుర్గారావు, శోభ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

మితిమీరిన స్కిన్ షో చేయడం నాకు ఇష్టం ఉండదు



-సినిమాల్లో స్కిన్ షో, ఎక్స్‌పోజింగ్‌కు తాను వ్యతిరేకమని చెప్పిన రష్మిక

-'కాఫీ విత్ కరణ్' షోలో తన అభిప్రాయాలను వెల్లడి

-కథకు అవసరమైనా హద్దులు దాటే దుస్తులు వేసుకోనని స్పష్టీకరణ

టాలీవుడ్, బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణిస్తున్న రష్మిక మందన్న, సినిమాల్లో దుస్తుల విషయంలో తనకంటూ కొన్ని హద్దులు ఉన్నాయని స్పష్టం చేశారు. మితిమీరిన స్కిన్ షో, ఎక్స్‌పోజింగ్‌తో కూడిన దుస్తులు ధరించడానికి తాను ఇష్టపడనని తేల్చిచెప్పారు. ఇటీవల నటుడు విజయ్ దేవరకొండతో కలిసి ఆమె ప్రముఖ టాక్ షో 'కాఫీ విత్ కరణ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన వృత్తిపరమైన పరిమితులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."కథ ప్రకారం కొన్నిసార్లు బికినీ వంటివి ధరించాల్సి రావచ్చు. కానీ, శరీర ప్రదర్శన ఎక్కువగా ఉండే దుస్తులు ధరించడం నాకు సౌకర్యంగా ఉండదు. నేను అలాంటి వ్యక్తిని కాదు" అని రష్మిక అన్నారు. ఏ సినిమా అయినా ఒప్పుకునే ముందు ఈ విషయంపై దర్శకులతో స్పష్టంగా మాట్లాడతానని, నటీనటుల సౌకర్యానికి విలువ ఇచ్చే దర్శకులతోనే పనిచేయడానికి ప్రాధాన్యత ఇస్తానని వివరించారు.

ఈ విషయంలో నటుడు విజయ్ దేవరకొండ తనకు మద్దతుగా ఉంటారని, కొన్నిసార్లు ఆయన సలహా తీసుకుంటానని కూడా రష్మిక తెలిపారు. దీనిపై విజయ్ స్పందిస్తూ, "నటీనటులు ఇబ్బందికర దుస్తులు వేసుకోమని చెప్పినప్పుడు, 'మీరు నటులు, ఇది మీ పని కదా' అంటూ ఒత్తిడి చేస్తారు. అలాంటప్పుడు వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. గ్లామర్ కోసం తన వ్యక్తిగత హద్దులు దాటనని రష్మిక చేసిన వ్యాఖ్యలను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం'.. ట్రైలర్ వచ్చేసింది!

విక్టరీ వెంకటేశ్ అభిమానులకు, సినీ ప్రియులకు చిత్రబృందం తీపి కబురు అందించింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆదర్శ కుటుంబం' చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. 'ఏకే-47' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇవాళ హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో ట్రైలర్ ను ఆవిష్కరించారు.ట్రైలర్ విడుదలను ప్రకటిస్తూ చిత్ర నిర్మాణ సంస్థ ఒక సరికొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.



మిస్టర్ దెయ్యం' సినిమా ఘనంగా ప్రారంభం




శౌర్య ఆర్య సమర్పణలో అన్నే క్రియేషన్స్ బ్యానర్ మీద వెంకట్ నిమ్మలపూడి, సింధు అన్నే నిర్మిస్తున్న నూతన చిత్రం 'మిస్టర్ దెయ్యం' ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విజయ్ శంకర్, సిరి చౌదరి, ఖయ్యూమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి సంజన అన్నే దర్శకత్వం వహించనున్నారు. శుక్రవారం నాడు నిర్వహించిన పూజా కార్యక్రమానికి మంచు మనోజ్, అలీ, విజయ్ కనకమేడల, ఆర్పీ పట్నాయక్, పట్నం మహేందర్ రెడ్డి, రమేష్ పుప్పాల, సమీర్, చింటు, వీర శంకర్, రాజా వన్నెం రెడ్డి, వివిఎన్ ఆదిత్య, జ్యోత్స్న, లేబర్ కమిషనర్ గంగాధర్, కొరియోగ్రాఫర్ విజయ్ పోలకి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముహూర్తపు సన్నివేశానికి మంచు మనోజ్ క్లాప్ కొట్టగా, అలీ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. విజయ్ కనకమేడల ఫస్ట్ షాట్‌కి డైరెక్షన్ చేయగా.. వీఎన్ ఆదిత్య, ఆర్పీ పట్నాయక్ స్క్రిప్ట్ అందజేశారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం×సంజన అన్నే మాట్లాడుతూ× .. 'మా 'మిస్టర్ దెయ్యం' సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికీ థాంక్స్. నా ప్రయాణంలో మీడియా ఎప్పుడూ సపోర్ట్‌గానే ఉంటూ వస్తోంది. మా ఈ నూతన చిత్రం 'మిస్టర్ దెయ్యం'కి కూడా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.×నటుడు ఖయ్యూమ్ మాట్లాడుతూ× .. "మిస్టర్ దెయ్యం' టైటిల్ బాగుంది. ఈ చిత్రంలో మంచి పాత్రను పోషించబోతోన్నాను. ఎప్పటిలానే నన్ను, నా ఈ మూవీని ఆదరిస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు.×విజయ్ శంకర్ మాట్లాడుతూ× .. "మిస్టర్ దెయ్యం' కోసం వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ఇలాంటి అద్భుతమైన సంస్థలో పని చేస్తుండటం ఆనందంగా ఉంది. సంజన గారు ఈ మూవీని అవుట్ అండ్ అవుట్ కామెడీ చిత్రంగా రానుంది. ఇది వరకెన్నడూ చూడనటువంటి హారర్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఇదొక బెస్ట్ హారర్ మూవీగా నిలుస్తుంది' అని అన్నారు.×సిరి చౌదరి మాట్లాడుతూ× .. "మిస్టర్ దెయ్యం' మూవీ ఓపెనింగ్‌కి వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నవంబర్ మొదటి వారంలో చిత్రీకరణ ప్రారంభం కానుంది. మా సినిమాను ఇలానే సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

×పింగ్ పాంగ్ సూర్య మాట్లాడుతూ× .. "మిస్టర్ దెయ్యం' అందరినీ భయపెడుతూ, నవ్వించేలా ఉంటుంది. సంజన గారితో ఇది వరకు నేను పని చేశాను. ఈ సినిమా అందరినీ అలరించేలా ఉంటుంది' అని అన్నారు.

×నటీనటులు× : విజయ్ శంకర్, సిరి చౌదరి, ఖయ్యూమ్, పింగ్ పాంగ్ సూర్య తదితరులు

వారణాసి తర్వాత రాజమౌళి హాలీవుడ్ సినిమా!



-ఆర్ఆర్ఆర్ తర్వాత హాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వచ్చాయన్న రాజమౌళి

-అక్కడి పనివిధానం నేర్చుకునేందుకు ఒక్క సినిమా అయినా చేస్తానని వెల్లడి

-ప్రస్తుతం మహేశ్ బాబు సినిమాతో బిజీగా ఉన్నానని స్పష్టం

-ఈ చిత్రం పూర్తయ్యాక హాలీవుడ్ ప్రాజెక్టును పరిశీలిస్తానని వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం తర్వాత తనకు హాలీవుడ్ నుంచి పలు ఆఫర్లు వచ్చాయని, అక్కడ కనీసం ఒక్క చిత్రానికైనా దర్శకత్వం వహించాలన్నది తన ఆకాంక్ష అని ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి వెల్లడించారు. బ్రెజిల్‌లో నిర్వహించిన 50వ సావో పాలో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు."హాలీవుడ్ నుంచి నాకు అనేక ఆఫర్లు వచ్చాయి. వారి పనితీరు, నిర్మాణ శైలి అత్యద్భుతంగా ఉంటాయి. అక్కడ నేను నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది, అందుకే అక్కడ కనీసం ఒక్క సినిమా అయినా చేయాలనుకుంటున్నాను" అని రాజమౌళి వివరించారు. ఆర్ఆర్ఆర్ విడుదలైన తర్వాత ఈ ఆఫర్లు వచ్చాయని, అయితే అప్పటికే తన తదుపరి చిత్రం 'వారణాసి' ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. తాను ఎప్పుడూ ఒకేసారి ఒక్క సినిమాపైనే దృష్టి సారిస్తానని, ఏకకాలంలో బహుళ ప్రాజెక్టులు చేపట్టే అలవాటు తనకు లేదని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుతం మహేశ్ బాబు హీరోగా, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న యాక్షన్-అడ్వెంచర్ చిత్రం 'వారణాసి' షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. ఈ చిత్రానికి సంబంధించి కేవలం మరో 10 రోజుల చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉంది. వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కంచి కథను అందించిన ఈ భారీ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. "'వారణాసి' చిత్రం పూర్తయిన తర్వాత హాలీవుడ్ ఆఫర్లను కచ్చితంగా పరిశీలిస్తాను. కొన్ని ఆఫర్లు ఇప్పటికీ పరిశీలనలో ఉన్నాయి" అని రాజమౌళి తన భవిష్యత్ ప్రణాళికలను పంచుకున్నారు. దీంతో మహేశ్ బాబు సినిమా తర్వాత రాజమౌళి హాలీవుడ్ ప్రాజెక్ట్ పట్టాలెక్కడం ఖాయమనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL) 9866330400 prajaveekshanam@gmail.com